# తరంగాలు

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి ఆస్త్రం...

హైదరాబాద్

బుధవారం

3 జూలై 2024

సంపుటి : 02

సంచిక : 30

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


# సరిహద్దుల్లో సైనికుల్లా పనిచేయండి



- గంజాయి, డ్రగ్స్ రాకుండా యుద్ధం చేయండి
- డ్రగ్స్, సైబర్ నేరాలు అరికట్టేందుకు సమర్థంగా పనిచేయాలి
- కొత్త చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలి
- పోలీస్ కుటుంబాల కోసం సైనిక్ స్కూల్ తరహాలో స్కూల్
- తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ కాపాడేందుకు కృషి
- పోలీస్ అధికారుల సమావేశంలో సిఎం రేవంత్ సూచన

తరంగాలు-హైదరాబాద్,

ఒకప్పుడు గుడుంబా పెద్ద సమస్యని, ఇప్పుడు అది లేదని, ప్రస్తుతం పల్లె, పట్టణం తేడా లేకుండా డ్రగ్స్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మనం ఏ స్థాయిలో ఉన్నా, ఎంత సంపాదించినా మన పిల్లలు బాగుండాలని కోరుకుంటామని, ఆ పిల్లలే డ్రగ్స్ బారిన పడితే ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏవోబీ) నుంచి గంజాయి వస్తోందనే సమాచారం ఉందని తెలిపారు. చొరబాట్లు, ఇతర సమస్యలు రాకుండా దేశ సరిహద్దుల్లో సైన్యం మాదిరిగానే రాష్ట్ర సరిహద్దుల్లోనూ పోలీసులు అలా అప్రమత్తంగా ఉండి, పహారా కాసి తెలంగాణలోకి గంజాయి మొక్క, డ్రగ్స్ రాకుండా చూడాలని -మిగతా 2 లో



## గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

- ఆగిపోయిన పల్లె ప్రగతి పనులు
- గ్రామపంచాయతీలకు నిధులు నిల్
- వైరల్ ఫీవర్లు పంజా విసురుతున్న చలనం లేదు
- సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

తరంగాలు-హైదరాబాద్,

కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. గత ఏడు నెలల నుంచి గ్రామపంచాయతీలకు ఏడు పైసలు కూడా విడుదల చేయలేదని ఆయన మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో గ్రామాలు, -మిగతా 2 లో



## నీట్‌పై ఈరోజైనా చర్చించండి


విద్యార్థుల్లో విశ్వాసం కలిగించాలి

ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ,

ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. నీట్ వ్యవహారంపై లోక్‌సభలో బుధవారం చర్చ జరిగేలా చూడాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా నీట్ అంశంపై చర్చకు ప్రధాని మోదీ నాయకత్వం వహిస్తే సముచితంగా ఉంటుందని విశ్వసిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. జూన్ 28న నీట్ -మిగతా 2 లో

## గతమంతా కుంభకోణాలు అవినీతిమయం



- దేశాన్ని దివాళా తీయించిన కాంగ్రెస్ పాలన
- దశాబ్దాలుగా బుజ్జగింపు రాజకీయాలు సాగించారు
- ఈ పదేళ్లలో దేశం అన్నిరంగాల్లో దూసుకు పోతోంది
- రణరంగం ఆధునీకతను సంతరించుకుంది
- కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశాం
- వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం
- ఎపి సహా అనేక రాష్ట్రాల్లో ఎన్‌డిఎ పాలన ఏర్పడింది
- రాహుల్‌గాంధీవి పిల్ల చేష్టలు..హిందువులను అవమానించారు
- ఈ దేశం రాహుల్‌ను ఎప్పటికీ క్షమించదు
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధానిమోడీ
- మోడీ ప్రసంగిస్తుండగా మణిపూర్ అంటూ నినాదాల హోరు


తరంగాలు-న్యూఢిల్లీ,

కాంగ్రెస్ పాలనలో కుంభకోణాలు, అవినీతి చర్యలు, దేశం పట్ల నిర్లక్ష్యం కారణంగా దేశం దివాళ తీసిందితప్ప మరోటి కానరాదని ప్రధాని మోడీ తూర్పారా బట్టారు. దేశంలో గతమంతా మిధ్య అని, ఈ పదేళ్లలోనే దేశం అన్ని రంగాల్లో దూసుకుని పోతోందని అన్నారు. దేశంలో కొన్ని దశాబ్దాల పాటు బుజ్జగింపు రాజకీయాలు కొనసాగాయి. -మిగతా 2 లో



## ములుగు జిల్లా పేరు మార్పునకు కసరత్తు

- నేడు ప్రజాభిప్రాయ సేకరణకు రంగం సిద్ధం
- సమ్మక్కసారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం
- మంత్రి సీతక్క చొరవతో మార్చేందుకు యత్నం



2




## లోక్‌సభలో రాహుల్ వ్యాఖ్యలు దారుణం

- కోట్లాదిమంది హిందువులకు అవమానం
- దేశానికి రాహుల్ క్షమాపణలు చెప్పితీరాలి

తరంగాలు-న్యూఢిల్లీ

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు.. రాహుల్ గాంధీ వెంటనే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మరో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వానికి జవాబుదారీగా, ప్రజల గొంతుకుగా ఉండే ప్రతిపక్ష నేత.. ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం -మిగతా 2 లో

## ఇది నడిచే ప్రభుత్వం కాదు.. పడిపోయే ప్రభుత్వం



- 400 సీట్లు అన్నారు..ఫెయిల్ అయ్యారు
- న్యాయంగా అయితే మేమే విజయం సాధించాం
- ఇవిఎంలను నమ్మే పరిస్థితి లేదన్న అఖిలేశ్ యాదవ్

తరంగాలు-న్యూఢిల్లీ

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరుగుతోన్న చర్చలో విపక్ష నేతలు మోదీ సర్కార్‌పై విరుచుకుపడుతున్నారు. తాజాగా ఎస్పీ అధినేత, ఎంపీ అఖిలేశ్ యాదవ్ పేపర్ లీక్, ఈవీఎంలు, అయోధ్య ఎన్నికల ఫలితాలు, ఉత్తర్‌ప్రదేశ్‌లో అవినీతి గురించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో 400 సీట్లు అంటూ వారు ప్రచారం చేశారు. కానీ ప్రజలు మాకు నైతిక -మిగతా 2 లో

-మిగతా 2

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# సరిహద్దుల్లో సైనికుల్లా పనిచేయండి

(మొదటి తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మూడు పోలీసు కమిషనరేట్ల పరిధిలోని ఇన్‌స్పెక్టర్లు, ఆపై స్థాయి అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు శాఖలో సీబీసీఐడీ, ఏసీబీ, గ్రేహౌండ్స్, అక్టోపస్ వంటి విభాగాలు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం సైబర్ నేరాలు, డ్రగ్స్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నందున సైబర్ సెక్యూరిటీ బ్యూరో, యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ఏర్పాటయ్యాయన్నారు. డ్రగ్స్, సైబర్ నేరాలు పట్టిపీడిస్తున్నందున వాటిని అరికట్టేందుకు అవసరమైన సామర్థ్యాలను అందిపుచ్చుకోవాలని పోలీసులకు సీఎం రేవంత్ సూచించారు. ఐపీసీ, సీఆర్‌పీసీల స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు తెచ్చినందున వాటిపైనా పూర్తి అవగాహన తెచ్చుకోవాలని, అందుకు అవసరమైన శిక్షణ తీసుకోవాలన్నారు. అలా శిక్షణ పొందినప్పుడే సమాజం నుంచి నూతనంగా ఏర్పాటయ్యే సవాళ్లను ఎదుర్కొవచ్చని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ తీవ్రవాద, ఉగ్రవాద కదలికలు, అరెస్టులు అయినా, బాంబు పేలుళ్లు జరిగినా అదనపు సమాచారం కోసం కేంద్ర హోంశాఖ నుంచి ఆయా రాష్ట్రాల పోలీసులు తెలంగాణ ఎస్ఐబీ సహకారం కోరతారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు, హైదరాబాద్ పోలీసులపై అందరికీ నమ్మకం ఉందని, నేరగాళ్ల ఆలోచనను, వాళ్లు వేసే ఎత్తుగడలను ముందే గుర్తించి ఆ నేరాలను అరికట్టే ప్రణాళిక రచించి, అందుకు అవసరమయ్యే శిక్షణ పొందుతున్నందునే తెలంగాణ పోలీసుకు జాతీయ స్థాయి గుర్తింపు ఉందని సీఎం అన్నారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్‌తో మన ఉత్పత్తులు విదేశాలకు, విదేశీ ఉత్పత్తులు మన దేశానికి వస్తున్నట్లే, నేరగాళ్లు సైతం విదేశాల నుంచే ఇక్కడ నేరాలకు పాల్పడుతున్నారని, వాటిని సమర్థంగా ఎదుర్కోవడానికి అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోరాటాలతో ఏర్పడిన తెలంగాణలో పదేళ్లలో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. సింగరేణి కాలనీలో ఒక బాధితుని కుటుంబాన్ని, ఔటర్ రింగు రోడ్డులో ఒక బాధితుడైన డాక్టర్‌ను పరామర్శించడానికి వెళితే వారంతా గంజాయికు అలవాటైన వారి వలనే తాము బాధితులుగా మారినట్లు తెలిపారన్నారు. తమ పిల్లలు కార్పొరేట్ స్కూళ్లకు వెళుతున్నారని, తాము రూ.వందల కోట్లు సంపాదించినా ఉపయోగం లేకుండాపోయిందని, తమ పిల్లలు డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇందుకు ప్రధాన కారణం పోలీసు వ్యవస్థ రాజకీయ నిఘాపై శ్రద్ధ పెట్టి నేరగాళ్లను వదిలివేయడమేనని సీఎం అన్నారు. ‹ాజకీయ వ్యవస్థపై నిఘా తగ్గించి నేరాలపై నిఘా పెట్టి నేరగాళ్లను పట్టుకోవాలని పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. సమాజంలో ఉన్న ప్రజలు ఎన్నుకుంటేనే తాము ప్రజా ప్రతినిధులుగా వచ్చామని, తమకు మితిమీరిన సెక్యూరిటీ అవసరం లేదని, ఎవరికి ఎంత అవసరమో అంతే సెక్యూరిటీ ఇవ్వాలని, భద్రత విషయంలో తనతో సహా ఎవరికీ అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదని డీజీపికి సీఎం స్పష్టం చేశారు. భద్రత, ఇతర విషయాల్లో కొన్ని సార్లు పోలీసుల అతి ఉత్సాహం చూపుతారని, ఆ ఉత్సాహం, శక్తి నేరాల నియంత్రణపై చూపాలని హితవు పలికారు. పోలీసు కుటుంబాల పిల్లలు రాణించలేరనే అపవాదు సమాజంలో ఉందని, ఇందుక ప్రధాన కారణం విధుల్లో పడి కుటుంబాలకు, పిల్లలకు సరైన సమయం కేటాయించకపోవడమే కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే సైనిక స్కూళ్ల మాదిరే పోలీసు పిల్లల కోసం పోలీసు స్కూళ్లు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. గ్రేహౌండ్స్‌కు చెందిన 50 ఎకరాల స్థలంలో పోలీసు స్కూల్ ఏర్పాటు చేస్తామని, ఆరు నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందులో ఉంటుందని, హోంగార్డు నుంచి డీజీపీ పిల్లల వరకు చదువుకోవచ్చని తెలిపారు. సామర్థ్యం, పని తీరుతోనే బదిలీలు కోరుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. సామర్థ్యం ఉన్నవారిని తమ ప్రభుత్వం గుర్తిస్తుందని, అందుకు సందీప్ శాండిల్య ఉదాహరణ, తన ప్రభుత్వంలో రిటైర్ అయిన వారిని పదవీ కాలం పొడిగించిందని ఒక్క సందీప్ శాండిల్యకేననే విషయం గుర్తుంచుకోవాలన్నారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

(మొదటి తరువాయి)

పట్టణాల్లో పారిశుద్ధ్యం నిలిచిపోయింది. మలేరియా, డెంగ్యూ వంటి వైరల్ ఫీవర్స్‌తో ప్రజలు బాధపడుతున్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం గత సీఎం కేసీఆర్ పల్లె ప్రగతి తెచ్చి పల్లెలను అద్దాల్లా మార్చారు. పట్టణ ప్రగతి ద్వారా పట్టణాల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించారు. గ్రామాల్లో పరిశుభ్రత, స్వచ్ఛత లక్ష్యంగా బీఆర్ఎస్ అనేక కార్యక్రమాలు చేపట్టింది. వర్షాకాలం ప్రారంభమంలో స్పెషల్ డ్రైవ్, మార్చి నెలలో మరో డ్రైవ్ చేసేవాళ్లం. దాంతో వైరల్ ఫీవర్స్‌ను అరికట్టగలిగాం.. అభివృద్ధి కూడా జరిగింది అని హరీశ్‌రావు తెలిపారు. ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం పడకేసింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోతోంది. ఏడు నెలల కాలంలో ఏడు పైసలు కూడా విడుదల చేయలేదు. ఆ రోజు కేసీఆర్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి కింద ప్రతి పల్లెకు జనాభా ప్రతిపాదన నిధులు ఇచ్చాం. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చాం. కాంగ్రెస్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి నెలలు గడుస్తుంది. ఎన్నికలు పెట్టే పరిస్థితి లేదు. ఈ నెల 4న జిల్లాల పరిషత్‌ల పదవీకాలం ముగియనుంది. దానికి ఎన్నికలు పెట్టే ఆలోచనలో లేదు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేసి పారిశుద్ధ నిర్వహణను మెరుగుపరచాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలన అస్తవ్యస్తంగా తయారైందని హరీశ్‌రావు మండిపడ్డారు. పరిశుభ్రంగా ఉంచాల్సిన పల్లెలను ఎందుకు గాలికి వదిలేశారు అని హరీశ్‌రావు నిలదీశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ గ్రామపంచాయతీల్లో చెత్త సేకరణకు కేవలం 87 ట్రాక్టర్లు మాత్రమే ఉండేవి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 12,769 పంచాయతీల్లో 12,769 ట్రాక్టర్లను సమకూర్చి చరిత్ర సృష్టించింది. కేంద్రం గ్రామపంచాయతీలకు ఇచ్చే అవార్డుల్లో తెలంగాణ పల్లెలు లేకుండా అవార్డులు లేవు. తెలంగాణ పల్లెలు, మండలాలు,జిల్లాలు ఉత్తమంగా నిలిచాయి. కానీ కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీ లు కూనరిల్లుతున్నాయి. పల్లెలు కన్నీరు పెట్టే పరిస్థితి ఉంది. మురికి కూపాలుగా మారుతున్నాయి. డీజిల్ పోయించుకునే పరిస్థితి లేదు. ట్రాక్టర్లు మూలకు పడ్డాయి. ఇది ఇవాళ పరిస్థితి. కొన్ని చోట్ల పంచాయతీ సెక్రటరీలు అప్పులు చేసి డిజీల్ పోయిస్తున్నారు. నా నియోజకవర్గానికి నిన్న వెళ్లాను.. స్పష్టంగా అధికారులతో మాట్లాడిన తర్వాతనే మాట్లాడుతున్నాను. కరెంట్ బిల్లులు కట్టేందుకు కూడా గ్రామపంచాయతీల వద్ద డబ్బుల్లేవు. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంట్ బిల్లులు సయమానికి కట్టేవారు. ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు డబ్బులు, పారిశుధ్య కార్మికులు వేతనాలు ఇచ్చేవారు. ఇప్పుడు పాలనా అస్తవ్యస్తంగా తయారైంది అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంచాయతీల్లో డబ్బుల్లేక చెత్త పేరుకుపోయింది. స్పెషల్ డ్రైవ్ లేదు. ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. ప్రజా ప్రభుత్వంలో పారిశుద్ధ కార్మికులకు స్థానం లేదా..? ఒకటో తారీఖున జీతాలు ఇవ్వారా..? అంటురోగాల బారిన పడితే ఎలా..? పల్లెల మీద సమీక్ష ఎందుకు చేయట్లేదు. చివరకు సర్పంచ్‌లు పోయి గవర్నర్‌కు మొర పెట్టుకునే పరిస్థితి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంలో. వేతనాలు అందక కార్మికులు ధర్నాలు చేస్తున్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి. బ్లీచింగ్ పౌడర్ నీళ్లల్లో కలపాలి. గడ్డి మందు లేదు. అస్తవ్యస్తం అయిపోయింది ప్రజా పాలన. పల్లెలను ఎందుకు గాలికి వదిలేశారు అని హరీశ్‌రావు నిలదీశారు.

# గతమంతా కుంభకోణాలు..అవినీతిమయం

(మొదటి తరువాయి)

దాంతో దేశం తీవ్రంగా నష్టపోయింది. 2014లో దేశం నిరాశ, నిస్పృహలో కూరుకుపోయింది. ప్రజలంతా ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయారు. ఆ సమయంలో ప్రతి సామాన్యుడి నోట ఒకటే మాట వినబడేది.. 'ఈ దేశంలో మార్పు రాదా?' అని..! అప్పుడు ఏ పేపర్ చూసినా కుంభకోణాల వార్తలే కన్పించేవి. గత ప్రభుత్వాల పాలనలో రూపాయిలో యాభై పైసలు అవినీతి జరిగేది. గతంలో గ్యాస్ కనెక్షన్ల కోసం ఎంపీల చుట్టూ తిరగాల్సిన పని ఉండేది. రేషన్ బియ్యం దొరకడం కష్టంగా ఉండేది. వీటన్నిటితో ప్రజలు విసుగెత్తిపోయారు. మమ్మల్ని ఎన్నుకున్న తర్వాతే మార్పు మొదలైంది. ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని ప్రధాని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలంతా పరిపక్వతతో తీర్పునిచ్చారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వరుసగా మూడోసారి తాము అధికారంలోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని కాంగ్రెస్‌కు పరోక్షంగా చురకలంటిం చారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మంగళవారం లోక్‌సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా విపక్షాలపై విరుచుకుపడ్డారు. అయితే మోడీ ప్రసంగిస్తున్నంత సేపు విపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ ఆటంకపరిచే యత్నాలు కొనసాగించారు. ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా విపక్షాలు ఆందోళనకు దిగాయి. నీట్ పేపర్ లీకేజ్, మణిపుర్ అంశాలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ గట్టిగట్టిగా నినాదాలు చేశాయి. దీంతో స్పీకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకోవడం సబబు కాదన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. సభను తప్పుదోవ పట్టించొద్దని అన్నారు. అయినప్పటికీ వారు వినిపించుకోలేదు. ప్రధాని మాట్లాడుతున్నంత సేపు 'మణిపుర్.. మణిపుర్' అంటూ నినాదాలు చేశారు. వారి నిరసన మధ్యే ప్రధాని ప్రసంగాన్ని కొనసాగించారు. అయినా మోడీ వారి నిరసనలు లెక్క చేయకుండా తాను చెప్పదల్చుకున్నది చెప్పారు. ఈ క్రమంలో విపక్ష నేత రాహుల్, అఖిలేశ్ యాదవ్‌లు చిద్విలాసంగా కనిపించారు. ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎన్ని అబద్దాలు చెప్పినా లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు మళ్లీ ఘోర ఓటమి తప్పలేదని.. వారి బాధను అర్థం చేసుకోగలనని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు మరోసారి తీర్పునిచ్చారు. వరుసగా మూడుసార్లు ఆ పార్టీ 100 మార్క్ దాటలేదు. ఇన్నిసార్లు ఓడినా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో ప్రతిపక్ష నేతలకు అర్థం కావట్లేదు. 99 సీట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు మిఠాయిలు పంచుకుంటున్నారు. కాంగ్రెస్‌కు వందకు 99 సీట్లు రాలేదు. 543లో 99 వచ్చాయి. వారి స్ట్రయిక్ రేట్ 26శాతం మాత్రమే. ప్రజా తీర్పును వారు ఇకనైనా గౌరవించాలని మోదీ హితవు పలికారు. వికసిత్ భారత్ లక్ష్యంగా రాష్ట్రపతి మార్గదర్శనం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై పలువురు సభ్యులు అభిప్రాయాలు చెప్పారు. సభ గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే. పదేళ్లలో అవినీతిరహిత పాలన అందించాం. అది చూసే ప్రజలు మరోసారి మాకు అవకాశమిచ్చారు. గత పదేళ్లలో ప్రపంచ దేశాల్లో దేశ ప్రతిష్ఠ మరింత పెరిగింది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. భారత్ ప్రథమ్ అనే మా విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. ఏ కార్యక్రమం చేపట్టినా భారత్ ప్రథమ్ కేంద్రంగానే తీసుకుంటున్నాం.

# నీట్‌పై ఈరోజైనా చర్చించండి

(మొదటి తరువాయి)

వ్యవహారంపై పార్లమెంటు ఉభయ సభల్లో చర్చించాలని విపక్షాలు కోరగా.. అందుకు నిరాకరించారన్నారు. సోమవారం కూడా ఇదే అంశంపై మళ్లీ చర్చకు అడిగిన విషయాన్ని ఈ సందర్భంగా రాహుల్ గుర్తు చేశారు. దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తామని స్పీకర్ విపక్షాలకు హామీ ఇచ్చారని లేఖలో పేర్కొన్నారు. నీట్ ఆశావహుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్.. ఈ వ్యవహారంపై నిర్మాణాత్మకంగా అడుగులు వేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నీట్ పరీక్షపై తక్షణమే దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే ఇది మన ఉన్నత విద్యా వ్యవస్థలో కుళ్లును బహిర్గతం చేసిందన్నారు. గత ఏడేళ్లలో 70కి పైగా పేపర్ లీకేజీలు జరిగాయని, వీటితో 2కోట్ల మంది విద్యార్థులపై ప్రభావం పడిందని పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు ఈ అంశాన్ని పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు ధైర్యంగా, నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకుంటారని మనవైపే చూస్తున్నారని తెలిపారు. అందువల్ల పార్లమెంట్‌లో జరిగే చర్చ విద్యార్థుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు తొలి అడుగుగా ఉండాలన్నారు. నీట్ అంశం తీవ్రత దృష్ట్యా బుధవారం లోక్‌సభలో చర్చకు సులభతరం చేసేలా చూడాలని అభ్యర్థిస్తున్నట్లు లేఖలో తెలిపారు.

## ములుగు జిల్లా పేరు మార్పునకు కసరత్తు

**-సమ్మక్కసారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం**

**-మంత్రి సీతక్క చొరవతో మార్చేందుకు యత్నం**

తరంగాలు-ములుగు,

ములు జిల్లా పేరు మార్పుకు కసరత్తు మొదలైంది. ఆ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అభ్యంతరాల స్వీకరణకు బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. తాజాగా ములుగు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క ఒక అడుగు ముందుకు వేశారు. ములుగును సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మంత్రి చొరవ ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ దినకర్ పేరు మార్పుకు చర్యలు మొదలు పెట్టారు. సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 3వ తేదీ బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే గ్రామ సభలలో వారి అభ్యంతరాలు, సూచనలు తెలియపర్చవచ్చని సూచించారు. హిందీ, ఇంగ్లీష్ తెలుగు మూడు భాషలలో వారి అభ్యంతరాలు తెలియపరచాలి సూచించారు. జిల్లాల విభజన సమయం లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అనేక పోరాటాల ఫలితంగా ములుగు జిల్లా ఏర్పడింది. 9 మండలాలతో కూడిన ఈ అడవుల జిల్లా ఓ చారిత్రక జిల్లాగా ఏర్పడింది. ఆరంభం నుండి ఈ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఏర్పాటు చేయాలని అనేక వినతులు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి.

## ఇది నడిచే ప్రభుత్వం కాదు.. పడిపోయే ప్రభుత్వం

(మొదటి తరువాయి)

విజయం కట్టబెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం ఎక్కువకాలం ఉండదని అంతా చెప్తున్నారు. వ్యక్తిగత లక్ష్యాల ఆధారంగా దేశాన్ని నడిపించలేరు‘ అని భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరుగుతోన్న అవినీతి గురించి మాట్లాడుతూ.. అభివృద్ధి పేరిట దోపిడీ జరుగుతోందన్నారు. ఒకప్పుడు తాము నిర్మించిన రోడ్లపై విమానాలు దిగాయని, కానీ ఇప్పుడు ప్రధాన నగరంలో పడవలు తిరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇదేం స్మార్ట్ సిటీనో అంటూ ప్రభుత్వ పథకాలపై విమర్శలు గుప్పించారు. నీట్ అవకతవకలపై మాట్లాడుతూ.. అసలు పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి? యువతకు ఉద్యోగాలు ఇవ్వొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు ఒడిగడుతోందని మండిపడ్డారు. ఈవీఎంలపై నాకు ఎప్పుడూ నమ్మకం లేదు. మాకు 80కి80 సీట్లు వచ్చినా ఆ నమ్మకం కుదరదు. ఈవీఎంల సమస్య ఇంకా అలాగే ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. అయోధ్యలో భాజపా ఓటమి.. పరిణితి సాధించిన ఓటరు విజయమని వ్యాఖ్యానించారు. కులగణనకు మేం అనుకూలం. అలాగే అగ్నివీర్ స్కీమ్‌ను మేం ఎప్పటికీ అంగీకరించం. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. దానిని రద్దు చేస్తాం. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించలేదు.

## లోక్‌సభలో రాహుల్ వ్యాఖ్యలు దారుణం

(మొదటి తరువాయి)

సమంజసం కాదన్నారు..నాడు వాజ్‌పేయి, అద్వానీ, సుష్మా స్వరాజ్ లాంటి దిగ్గజాలు ఈ ప్రతిపక్ష నేత పాత్రను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తే.. నేడు అందుకు విరుద్ధంగా రాహుల్ గాంధీ వ్యవహరించారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ తన తొలి ప్రసంగంలో బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. లోక్‌సభ వేదికగా రాహుల్ గాంధీ హిందువులపై విద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేసి.. ఆయనకు హిందూ సమాజంపై ఉన్న వ్యతిరేకతను మరోసారి తన వ్యాఖ్యల్లో రుజువు చేసుకున్నారన్నారు. ప్రధాని మోదీతో పాటు బీజేపీ పార్టీపై ఉన్న ద్వేషాన్ని రాహుల్ గాంధీ మరోమారు చూపించారన్నారు. హిందువులను అవమానించడం ఇండియా కూటమికి ఇదేం కొత్తకాదని.. గతంలోనూ కాంగ్రెస్, ఆ పార్టీలోని కూటమి సభ్యులు పలుసార్లు హిందూ సమాజంతో పాటు సనాతన ధర్మాన్ని సైతం అవమానించారని కిషన్ రెడ్డి చెప్పారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హిందువులను శిక్షించే విధంగా మత హింస బిల్లును రూపొందించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని గుర్తు చేశారు. కాగా, లోక్‌సభలో హిందువులపై ద్వేషపూరిత ప్రసంగం చేసిన రాహుల్ గాంధీ.. మొత్తం హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# నిరుద్యోగుల సమస్యలపై ఎమ్మార్వో కీ వినతి పత్రం

## -బీజేవైఎం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాల ఎమ్మార్వో లకి నిరుద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది. మిర్యాలగూడ నియోజకవర్గం లోని 4 మండలాల ఎమ్మార్వోలకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేవైఎం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల అజయ్ మాట్లాడుతూ నీళ్ళు - నిధులు - నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుంది. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైయం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. కావున మీరైనా ఈ నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకెళ్ళమని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేస్తున్నాం. బీజేవైఎం రాష్ట్ర శాఖ నిరుద్యోగుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రధాన అంశాలు.. 1. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి. 2. గ్రూప్-2, గ్రూప్ - 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి. 3. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలి. 4. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కేటాయించాలి. 5. పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జి.ఓ.నెంబర్. 46ను వెంటనే రద్దు చేయాలి. 6. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యామ్, బీజేవైఎం జిల్లా నాయకులు శ్రీకాంత్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్, శంకర్, బీజేవైఎం పట్టణ కార్యదర్శి అక్షయ్ కుమార్, బీజేవైఎం మండల నాయకులు బిక్షపతి, రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వెల్పులపల్లి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు రాజీనామా చేసి కాంగ్రెసు పార్టీలో చేరిక



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వేల్పుపల్లి గ్రామంలో కాంగ్రెసు పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఆకర్శితులైన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఆ పార్టీలకు రాజీనామాలు చేసిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి పాల్గొన్న తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ను సందర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** మిర్యాలగూడ పట్టణంలో చెత్తని సేకరించే మున్సిపల్ వాహనాలు సరిగా రావడం లేదు అని ప్రజల ఫిర్యాదుల మేరకు పట్టణంలోని మున్సిపల్ డంపింగ్ యార్డ్ న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ సందర్శించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ నందు గల చెత్త సేకరించే వాహనాల రిజిస్టర్ పరిశీలించి వాహనాల వివరాలు, ఎన్ని ట్రిప్పులు తీరుగుతున్నాయి అని తెలుసుకున్నారు. వీటిలో కూడా లుసుగులు ఉంటున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయని ప్రతీ వాహనం రిడింగ్ కూడా ప్రతీ రోజు రిజిస్టర్ లో మైంటైన్ చేయాలని అక్కడి సిబ్బందికి సూచించారు. అనంతరం డంపింగ్ యార్డ్ అంతా తిరిగి చూసి అక్కడ పనులు సరిగా లేవని మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ఇన్చార్జి కి కాల్ చేసి కచ్చితంగా డంపింగ్ యార్డ్ సందర్శించి వాహనాల వివరాలు, ఇక్కడ పరిసరాలు ఎలా ఉన్నాయి అని ఎప్పటికీ అప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. అనంతరం వాహనాల డ్రైవర్స్ తో మాట్లాడుతూ మీరు చేసే ఉద్యోగం నాయకుల కోసం.. నాయకులకు భయపడుతూ ఎమ్మెల్యే కోసమే, ఇంకో నాయకుడి కోసమే కాకుండా మీ కోసం, ప్రజల కోసం పని చేయాలని తెలిపారు. నిజాయతీగా పని చేస్తే మీకు తోడుగా నేను ఉంటాను మీ సమస్యలు ఏమి ఉన్నా పరిష్కరిస్తా అందరం కలసి పట్టణాన్ని, నియోజకవర్గాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కీ కాల్ చేసి డంపింగ్ యార్డ్ లోకి వాహనాలు వెళ్ళే దారి సరిగా లేదు కావున వెంటనే మున్సిపల్ డోజెర్స్ తో చెత్తని ఒక దగ్గర చేసి దారిని ఏర్పాటు చేయాలని సూచించారు .. మిర్యాలగూడ పట్టణం ఉత్తమ పారిశుధ్య పట్టణంగా తీర్చి దిద్దాలని నేను ప్రయత్నం చేస్తున్నానని దానికి అధికారులు, కార్మికులు, ప్రజలు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

# ఎన్నికల్లో ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

## -మండల టిఆర్ఎస్వీ కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్




**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :** ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పెట్టిన ప్రకారం జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం టిఆర్ఎస్వి కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్ అన్నారు. ఆ రోజు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, 2 లక్షల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ఇచ్చిన మాటను నేడు విస్మరించారు. గ్రూప్-2లో 2,000, గ్రూప్-3లో 3,000 వరకు పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని కోరారు. డీఎస్సీలో టీచర్ పోస్టుల సంఖ్యను 25 వేలకు పెంచాలని, రూ.4,000 నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# డాక్టరేట్ పొందిన ర్యాకల శ్రీనివాస్ కు ఆత్మీయ సన్మానం

## -పాల్గొన్న జిల్లా మండల పట్టణ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ జులై 02** యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఇటీవల డాక్టరేట్ పొందిన సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల , పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుల సమక్షంలో మంగళవారం రోజు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డాక్టరేట్ పొందిన ర్యాకుల శ్రీనివాస్ కు శాలువాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా బిఆర్ఎస్ నాయకులు అతి తక్కువ కాలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో ఆయనకు డాక్టరేట్ తో సత్కరించడం జరిగిందన్నారు. అతి చిన్న వయసులో డాక్టరేట్ పొందడం గొప్ప విషయమని శ్రీనివాస్ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మంచి పేరుతో పాటు భారతరత్న అవార్డుకు పొందేంతవరకు తాను సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నేను చేసిన సేవ కార్యక్రమాలను గుర్తించి నాకు డాక్టరేట్ రావడానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులతోపాటు జిల్లా ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని ఇది నా యొక్క కృషి కాదు. మీరందరూ నాకు సహకరించబట్టే నాకు డాక్టరేట్ రావడం జరిగిందన్నారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా నన్ను ఆదరించి సత్కరించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులకు , మండల నాయకులకు , పట్టణ నాయకులకు , కార్యకర్తలకు అభిమానులకు , అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు జనగాం పాండు , ఓం ప్రకాష్ , కంచి మల్లయ్య , సూర్యపల్లి రమేష్ , పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్ , రచ్చ శ్రీనివాస్ రెడ్డి , వీరేశం , సుధాకర్ , చిరంజీవి , నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## -కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్



**తరంగాలు న్యూస్ తొర్రూరు** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని 5th వార్డ్ దుబ్బతండ మరియు 6th వార్డ్ అంబేద్కర్ నగర్ లో పలు సమస్యలు ఉన్నాయని అంబేద్కర్ నగర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ కు సమస్యలను తెలియపరిచారు. స్మశాన వాటిక, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, త్రాగునీరు సమస్యలు, అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ విగ్రహం డెవలప్మెంట్, పింఛన్లు రాని వారికి పింఛన్లు ఇప్పివ్వడం, ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతుగదులు, మంచినీటి వసతి విద్యార్థులకు కల్పించాలని కోరారు. అంబేద్కర్ నగర్ కు ఒక మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని త్రాగడానికి నీరు లేక మిషన్ భగీరథ నీళ్ల కలుస్తాం కావడం వలన ఎవరు తాగలేకపోతున్నారని అందుకుగాను ఒక మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ మాట్లాడుతూ..... ఇట్టి విషయాలను ఎమ్మెల్యే తో మరియు ఇంచార్జి గారి తో మాట్లాడి ఈ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ధరావత్ సోమన్న ధరావత్ దేవేందర్ బుక్య తారా సింగ్ మంగళపల్లి యాకయ్య ఆర్.ఎం.పి, మంగళపల్లి రిటైర్డ్ సిఐ రామస్వామి, మాజీ వార్డు నెంబర్లు మంగళ పెల్లి రమేష్, స్వామి, కృష్ణమూర్తి, మంగళపల్లి ప్రతాప్, వేర్పుల మహేష్, మంగళపల్లి దొడ్డికాడ శ్రీనివాస్, కొత్తల యాకయ్య, బానోత్ ప్రవీణ్ త్యాగరాజు, చంద్రయ్య, వెంకన్న, కుంట కొమ్ము యాకయ్య, సతీష్, గణేష్,యాకయ్య, అశోక్, సోమయ్య,తదితరులు పాల్గొన్నారు

# జులై 4వ తేదీ విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

## -ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** అసమర్థ ఎన్టీఏ ను రద్దు చేయాలి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని మంగళవారం రోజు ఉర్సుగుట్ట ఎస్ఎఫ్ఐ ఆఫీసు నందు సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు యార ప్రశాంత్, ల్యాదల్ల శరత్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజీల పైన ఆందోళనలు జరుగుతున్నప్పటికీ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి, పిహెచ్డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి టి ఐ ఎస్ ఎస్ ముంబై , ఐఐటీ ముంబై నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘం నేతలపై అక్రమ కేసులు నిర్బంధాలు యూనివర్సిటీలో స్వేచ్ఛ వ్యక్తికరణ ప్రజాస్వామ్య అణచివేత చర్యలను ఆపాలి పాఠశాలలు మూసివేతను ఆపాలి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసా పై నిర్వహించిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్నారు. తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తుర్కపల్లి మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్మించబోయే వ్యాపార సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విశ్రాంతి షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండలంలోని జగ్గయ్య తండాలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఆ తర్వాత వాసాలమర్రి గ్రామంలో కమ్యూనిటీ హాల్ భవనం మల్టీపర్పస్ భవనాలకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఏ రైతు ఇబ్బంది పడకుండా నిజమైన వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇస్తామన్నారు. కొండలు, గుట్టలు,వెంచర్ లు ఉన్నవారికి రైతు భరోసా రాదన్నారు.గతంలో మాదిరిగా రైతులు ఇబ్బంది పడకుండా రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలను అందేటట్లు చేస్తామన్నారు.రైతును రాజు చేసే ఈ రైతు భరోసాను దుర్వినియోగం కాకుండా చూస్తామన్నారు.రైతు భరోసా ఎవరికి ఇవ్వాలో రైతులతో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేపట్టారన్నారు. కృత్రిమ ఎరువులు కాకుండా సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో పంటలు పండించాలని రైతులను కోరారు. అదేవిధంగా ఈ ప్రభుత్వంలో ప్రతిగ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.గ్యారెంటీ లతో పాటు గ్రామంలో పలు భవనాల నిర్మాణాలు,రోడ్ల నిర్మాణాలు చేపట్టి మండలాలను గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామన్నారు.

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని

### తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేవైఎం ధర్నా



తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం మంగళవారం రోజు భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో తీవ్రతరమైన నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అలాగే గ్రూప్ 1 విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 1:100 ప్రకారం మెయిన్ ఎగ్జామ్ కి అభ్యర్థులను అర్హతను పెంచాలని అలాగే గ్రూప్ 2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ను ఇవ్వాలని అలాగే ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సీ పరీక్షల తేదీలను వాయిదా వేసి మెగా డిఎస్సీని ప్రకటించాలి అనే డిమాండ్లనుతో మండల తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, మండల అధ్యక్షులు పైళ్ళ ప్రశాంత్, బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, మండల నాయకులు పరకాల రాంబాబు,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు ఆకుల రవీందర్, బీజేవైఎం మండల అధికార ప్రతినిధి పోన్నగాని సూర్య ప్రకాష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ బండారి సాయి, బోజ్జ పవన్, వనం మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం-2005

### యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన దబ్బటి శేఖర్



తరంగాలు ప్రతినిధి/భువనగిరి నియోజకవర్గం

సమాచార హక్కు రక్షణ చట్టం-2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన దబ్బటి శేఖర్ ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ 2020లో చౌటుప్పల్ మండలఉపాధ్యక్షుడిగా చేసి 2022లో యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేసి నేను చేసిన కార్యక్రమాలకు రాష్ట్ర కమిటీ గుర్తించి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికచేసిన రాష్ట్ర కమిటీకి,ఉమ్మడి జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని సమాచార హక్కు చట్టం-2005 గురించి ప్రతి ఒక్కరికి వివరిస్తానని తెలిపారు.

# డిఎస్సీ నియామకాలు జరిగే వరకు విద్యా వాలంటీర్లను నియమించాలి

-బదిలీ కాబడిన సెకండరీ గ్రేడ్ టీచర్లను రిలీవ్ చేయాలి

-టీఎస్ యూటీఎఫ్జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కట్ట రమేష్



తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :

డీఎస్సీ నియామకాలు జరుగు వరకు పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లో తాత్కాలికంగా విద్యా వాలంటీర్లను నియమించి, బదిలీ కాబడిన సెకండరీ గ్రేడ్ టీచర్లందరినీ రిలీవ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కట్ట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తేదీ 30 జూన్ 2024న పూర్తి కావడిన సెకండరీ గ్రేడ్ టీచర్ ఉపాధ్యాయులను రిలీవ్ చేయు సందర్భంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బదిలీ కాబడిన సీనియర్ ఉపాధ్యాయులను రిలీవ్ చేసి, జూనియర్ ఉపాధ్యాయుల స్థానంలో మరొక ఉపాధ్యాయుడు వచ్చువరకు రిలీవ్ చేయకపోవడం వలన తదుపరి పాఠశాలలో సర్వీసును నష్టపోతారు. కావున బదిలీ కాబడిన ఉపాధ్యాయులను అందరిని రిలీవ్ చేసి డీఎస్సీ నియామకాలు జరుగు వరకు అవసరమైన స్థానాలలో తాత్కాలికంగా విద్యా వాలంటీలను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి కరుణాకర్, జిల్లా కార్యదర్శి కొనతం శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు ఎలిమినేటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ పి ఆర్ డి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

-ఈనెల 30 31 తేల్లో రామన్నపేటలో జరుగు మహాసభలను జయప్రదం చేయండి.




తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

ఒంద్ర ప్రభుత్వం 300 రూపాయలు ఈ పది సంవత్సరాల నుండి ఇస్తుంది ఆ పెన్షన్ 3000 కు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం 6000 పెంచుతాను ఏడు నెలలు గడిచినా ఇంతవరకు ఇవ్వలేదు వెంటనే 6000 పెన్షన్ ఇవ్వాలి ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి వలిగొండ మండల కమిటీ సమావేశం వలిగొండ టౌన్ లో బర్ల పార్వతి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి పది సంవత్సరాలు గడిచిన 300 రూపాయలు మాత్రమే ఇస్తుంది మంగళవారం వికలాంగులు 300 రూపాయల తో బతికే పరిస్థితి ఉన్నదా ఇది ఎంత దుర్మార్గం అందుకోసం వెంటనే 3000 రూపాయలు పెన్షన్ ఇచ్చి అమలు చేయాలని ఈరోజు వికలాంగుల సమస్యల పైన గవర్నమెంట్ వెంటనే ఆదుకోవాలని ఇప్పటికి కూడా వికలాంగులకు ఎలాంటి సాయం అందించే పరిస్థితి లేదు అందుకనివికలాంగులకు చిన్న వ్యాపారాల కోసం బ్యాంకుల ద్వారా ఎలాంటి చర్తులు లేకుండా 100% సబ్సిడీ తో 10 లక్షలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం వంద రోజులు కాగానే వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ పెంచి ఇస్తామని చెప్పి ఇప్పటికి ఏడు నెలలు గడిచినా ఇంతవరకు పెన్షన్ ఇవ్వడం లేదు ఇప్పటికైనా 6000 రూపాయలు పెన్షన్ వెంటనే ఇవ్వాలని అందుకోసం రేపు మూడో తారీఖున జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా చేయడం జరుగుతుంది వెంటనే 6000 పెన్షన్ ఇవ్వాలని ఇవ్వకపోతే రాబోయే కాలంలో ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడిస్తాం వికలాంగులకు స్థానిక సమస్యలపై వికలాంగులకు ఐదు శాతం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టిస్తామని చెప్పి ఇప్పటికీ కట్టి ఉన్న ఇండ్లను ఎక్కడ కూడా కేటాయించలేదు అందుకని వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని భూమిలేని వాళ్లకు స్థలం ఇచ్చి ఇల్లు కట్టియాలని ఉపాధి అవకాశాలు లేక కనీసం వికలాంగుల పిల్లలను చదివించుకోలేకపోతున్నారు ఇది ప్రభుత్వమే చదివించే బాధ్యత తీసుకోవాలి వికలాంగులకు విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు ఇవ్వాలని మంగళవారం ఒక పెన్షన్ ఇవ్వంగనే సరిపోతుందా అందుకనే ప్రభుత్వం ఆలోచించాలి ఇయాల వికలాంగులకు ఎలాంటివి జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించి అన్ని రకాల వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు ఎన్ పి ఆర్ డి సి హెచ్ రేణుక ఎన్ పి ఆర్ డి మండల కార్యదర్శి కందుల కృష్ణమూర్తి దయ్యాల సత్తయ్య ఎదురు గట్ల కొమరమ్మ ఎదురుగట్ల రవి బోదాసు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు నూతన పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలి

### -సిపిఎం డిమాండ్



రేషన్ కార్డులు లేని కుటుంబాలకు ప్రభుత్వం రేషన్ కార్డులను,60 సంవత్సరాల నిండిన వృద్ధులందరికీ నూతన పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.సిపిఎం నిర్వహిస్తున్న రెండవరోజుపోరుబాట'కార్యక్రమంలో భాగంగా మంగళవారం దాసిరెడ్డిగూడెంలో సర్వేనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది పేదలకు రేషన్ కార్డులు లేకపోవడం వల్ల రేషన్ బియ్యంతో పాటు వివిధ రకాల సంక్షేమ పథకాలకు వారు దూరమవుతున్నారన్నారు,మేముఅధికారంలోకి రాగానే రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదని వెంటనే నూతన రేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా అనేకమంది వృద్ధులు 60 సంవత్సరాలు నిండిన తమకు పెన్షన్ అందకఎదురుచూపులు చూస్తున్నారని 60 సంవత్సరాలు నిండిన వారందరికీ వెంటనే నూతన పెన్షన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు,దాసిరెడ్డిగూడెం నుండి రేపాకు కు వెళ్లే రోడ్డులో ఉన్న కల్వర్టులు వర్షాకాలం సమయంలో నీరు చేరడం వల్ల ఆరోడ్డు మార్గంలో వెళ్లే రేపాక,కంచనపల్లి గ్రామాలప్రజలకు,ప్రయాణికులు ప్రయాణం చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని వెంటనే రెండు కల్వర్టుల స్థానంలో బ్రిడ్జిలను నిర్మించాలని డిమాండ్చేశారు.అదేవిధంగా గ్రామంలో కొత్త కాలనీలో ఉన్న ఎస్సీ కాలనీలో ఓపెన్ డ్రైనేజీ వల్ల అక్కడ నివసిస్తున్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఓపెన్ డ్రైనేజీని అండర్ గ్రౌండ్ డ్రైనేజీగా మార్చాలని డిమాండ్ చేశారు దాసిరెడ్డిగూడెం నుండి వలిగొండ కు వచ్చే మార్గంలో మూలమలుపుల వద్ద హెచ్చరికల బోర్డులు లేక అనేక ప్రమాదాలు జరిగాయని వాటిని ఏర్పాటు చేయడం వల్ల మరిన్ని ప్రమాదాలు జరగకుండాఅరికట్టవచ్చని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం శాఖ కార్యదర్శి కొమ్ము స్వామి,నాయకులు ఫాలోజుశంకరాచారి,కందుల బాలయ్య,అశోక్ నరసయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్ జడ్పీటీసీల పదవీ విరమణ సన్మానోత్సవం







తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ సందీప్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్తు ప్రత్యేక సమావేశము మరియు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న , తాజా మాజీ ఆలేరు శాసనసభ సభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే , అడిషనల్ కలెక్టర్, జిల్లా పరిషత్తు సీఈఓ, డిప్యూటీ సీఈఓ, జడ్పీటీసీలు, ఎంపీపీలు మరియు అధికారులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# కోర్టు ఆదేశాలిచ్చింది అధికారులు అమలుచేయడం లేదు

**-నీళ్లు, కరెంటు లేక ఏడేండ్లుగా కాలనీ వాసుల తీవ్ర ఇబ్బందులు**
**-ఏడేండ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలిగ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి కృష్ణ**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం జిల్లా అర్బన్ మండలం వెలుగుమట్ల రెవెన్యూ వినోబా నవోదయ కాలనీ ప్రజలకు కనీస వసతులు నీళ్లు, కరెంటు కల్పించమని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన అధికారులు పరిష్కరించడం లేదని నూతన ప్రభుత్వం లోని జిల్లా మంత్రులు మా సమస్యను పరిష్కరించాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి కృష్ణ, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా కమిటీ సభ్యులు కొప్పెర వెంకన్న లు కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గత ఐదేండ్లుగా ప్రత్యక్ష పోరాటం చేస్తున్న క్రమంలో హైకోర్టు వారి నుండి మంచి నీళ్ళు, కరెంట్ తో పాటు కనీస వసతులు కల్పించమని ఇచ్చిన ఉత్తర్వులను అధికారులు అమలుచేయడంలేదన్నారు. ఆ సమస్యల పరిష్కారం కొరకు స్థానిక కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కాలనీ ప్రజలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసేందుకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్ కు హైకోర్టు ఉత్తర్వులతో పాటు మా సమస్యలను చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వాలని, లేదా స్వయంగా కలెక్టర్ కాలనీని సందర్శించి సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు. గత ఏడేండ్లుగా పోరాడి ఇండ్ల స్థలాలు సాధించుకొని జీవనం కొనసాగిస్తున్నామని, కరెంట్, నీళ్లు కనీస వసతులు లేక పిల్లలతో కఠిక చీకటిలో దుర్భర జీవితం గడుపుతున్నామని జిల్లా మంత్రులు, నూతన జిల్లా అధికారులు మా సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంకిడి లింగరాజు, షేక్ అక్తర్ ఉన్నిషా బేగం, దంతోజు సంధ్య తదితరులు పాల్గొన్నారు.


# ఎస్.ఐ ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**-మాల మహానాడు డిమాండ్.**
**-జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలరాజ్**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి** స్థానిక ఏఎంసీ కాలనీ నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశ ఉద్దేశించి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ.... అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నిస్వార్ధపరుడైన శ్రీరాముల శ్రీనివాస్ పై ఉన్నత అధికారులతోపాటు నలుగురు కానిస్టేబుల్ ల వేధింపుల వల్ల మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడని ఆవేదన వ్యక్తపరిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ప్రజాదరణ పొందుతూ సేవలందించిన ఒక దళిత ఎస్సై పై కక్ష సాధింపు చర్యగా కుల వివక్షత వేధింపులు చేయడం బాధాకర విషయమని అన్నారు. దళిత ఎస్సై పై కుల వివక్షత చూపిస్తూ తన ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించకుండా మానసిక ఒత్తిళ్లు గురి చేస్తున్న అశ్వరావుపేట పోలీస్ ఉన్నతాధికారులపై మరియు ఆ నలుగురు కానిస్టేబుల్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు పెట్టి విధుల నుంచి బహిరస్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని దళిత సంఘాలతో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పుట్టి రవి , మొరంపల్లి రాము , రామకృష్ణ ,ఏసు, శాంతిరాజు, సాయి, నరేష ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కన్నాయిగూడెం మండలం లో పర్యటించిన ములుగు జిల్లా కలెక్టర్







**తరంగాలు /కన్నాయిగూడెం** ఈ రోజు ములుగు జిల్లాలోని మారుమూల ప్రాంతమైన కన్నాయిగూడెం మండలంలో జిల్లా కలెక్టర్ టి ఎస్. దివాకరా గారు పర్యటించడం జరిగింది, మండలంలోని మండల పరిషత్ మరియు వివిధ శాఖల అధికారులతో మాట్లాడడం జరిగింది మండలంలోని సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగిందిఅలాగే తుపాకులగూడెం ప్రాజెక్టును మరియు ముప్పనపల్లి కేజీబీవీ నూతన కళాశాలను కొత్తూరులో శిథిల వ్యవస్థకు చేరినటువంటి ప్రాథమిక పాఠశాల భవనాన్ని సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ జనగాం సమ్మక్క మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అప్సర్ పాషా మండల ఇన్చార్జి జాడి రాంబాబు వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ మరియు కన్నాయిగూడెం ఎంపీటీసీ ఆలం నర్సక్క మండల రెవెన్యూ అధికారులు మరియు మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు

# భూ పోరాట యోధుడు దొడ్డ కొమరయ్య ఆశయాలను కొనసాగించాలి

**-అఖిలభారత రైతు కూలీ సంఘం అధ్యక్షుడు షేక్ ఖాసిం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం కొనిజర్ల మండలం :** భూ పోరాటంలో నేలకొరిగిన దొడ్డి కొమరయ్య ఆశయాలని కొనసాగించాలనీ అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసిం పిలుపునిచ్చారు.జులై 4న ఖమ్మంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సభలో. రెండు .సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల రాష్ట్ర .జాతీయ నాయకులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. మంగళవారం రామ నరసయ్య నగర్ గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ చేసిన సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసిం మాట్లాడుతూ నిజాం నబాబు .భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి దున్నేవానికి భూమి కావాలని పోరాడిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్యభూస్వాముల హత్యకు గురయ్యారని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సాధించుకున్న లక్షలాది ఎకరాల భూములను మళ్లీ భూస్వాములు ఆక్రమించుకున్నారని ఏలాది మంది ప్రజలు పోరాటంలో అమరులయ్యారని ఆ అమరుల ఆశయాలు నెరవేరలేదని ఇప్పటికీ భారతదేశంలో భూ సమస్య ఉన్నదనిమిగులు భూములు ఉన్నాయని.ఎనాం.భూములు. భూదాన భూములు. బంజారా భూములు. ఎట్లా లక్షలాది ఎకరాల భూములు దేశంలో ఉన్నాయని పేర్కొన్నారు ఈరోజు దేశంలో భూస్వాములు పెట్టుబడిదారుల రూపంలో రియల్ ఎస్టేట్లో రూపంలో కి మారారని అందుకని భూ సమస్య పరిష్కారం తోనే పేదల సమస్యలు ముడిపడి ఉన్నాయని పేదలకి అందాల్సిన భూముల్ని పెట్టుబడిదారులకి కారు చావుకగా లీజుకి తెగ నమ్మేస్తున్నారని. పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ కిషన్. పఠాన్ ఖాసిం ఖాన్. ఆంగోత్ భాష. భూక్య శంకర్.మాజీ సర్పంచ్ ఎర్ర మ తూరు.గుగులోతు దసురు. తడికమళ్ళ సీతయ్య.నాగులు మీరా.తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**-టీజేయూ మహిళ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ**



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని టీ జే యూ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆదేశాల మేరకు టీ జే యూ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పంపిణీకి నోచుకోక పోవడం చాలా బాధాకరమని అన్నారు . ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక చోరువ తీసుకొని అక్రిడేషన్ కార్డ్ ఉన్న లేకున్నా వర్కింగ్ జర్నలిస్టుల అందరికి ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ వారికి మీ చేతుల మీదుగా పట్టాలు అందజేయాలని కోరారు . జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న , టీ జే యూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ , టీ జే యూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు , టీజేయూ గౌరవ అధ్యక్షుడు టీ జే యూ జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అజీజ్ , గొట్టిపర్తి శ్రీనివాస్ , టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ , దంతూరి సుమలత తదితరులు పాల్గొన్నారు .

# కొత్త చట్టాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-తల్లాడ ఎస్సై బి.కొండలరావు**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా తల్లాడ** దేశవ్యాప్తంగా జూలై 1 నుండి పోలీస్ శాఖలో నూతన చట్టాలు అమలైతున్నాయని, వీటిపట్ల నేరగాళ్లు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు సూచించారు. ఎస్సై విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు ఐపిసి, సిఆర్పీసీ, ఐఈఏ చట్టాలు ఉండేవని, వాటి స్థానంలో మరో మూడు కొత్త చట్టాలు వచ్చినట్లు వెల్లడించారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ), ఈ మూడు అమల్లోకి వచ్చాయన్నారు. ఈ చట్టాలతో బాధితులకు సత్వర న్యాయంతో పాటు దర్యాప్తు చేసే అధికారి పై మరింత బాధ్యతను పెంచారు. అన్ని నేరాల్లో శిక్షలు పెంచినట్లు వెల్లడించారు. 33 నేరాల్లో గతంలో కంటే పెంచారని, 83 నేరాల్లో జరిమానా పెంచినట్లు వివరించారు. 23 నేరాల్లో కనీస శిక్ష అమలు చేస్తున్నట్లు తెలిపారు. సాక్షులు, నిపుణులు, నేరస్థులు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు నందు హాజరు కావచ్చునన్నారు. ప్రస్తుతం శిక్షలు కఠినంగా ఉన్నందున ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒకసారి నేరం చేసిన వ్యక్తి మరోసారి అదే నేరం చేస్తే ఆ వ్యక్తిపై కఠినంగా శిక్షలు ఉంటాయన్నారు. జిల్లాలో నూతన చట్టాల పట్ల శిక్షణ ఇచ్చిన తల్లాడ ఎస్సై.. ఈ నూతన చట్టాల పట్ల గత నెల రోజుల నుండి ఖమ్మం సిపి ఆధ్వర్యంలో జిల్లాలో మూడు చోట్ల జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది అందరికీ ముందుగానే తల్లాడ ఎస్ఐ కొండలరావు శిక్షణ అందించారు.

# రాష్ట్ర ప్రభుత్వం వెంటనేనిరుద్యోగులను ఆదుకోవాలి

**-మందడి రంజిత్ రెడ్డి బీజేవైఎం మండల అధ్యక్షుడులి**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో వలిగొండ మండల తహసిల్దార్ కి నిరుద్యోగులను ఆదుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా నిరుద్యోగులకు వెంటనే మెగా డిఎస్సిని నిర్వహించి అందులో మహిళలకు 33% ఉద్యోగాలుఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది.నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని రాష్ట్రప్రభుత్వం వెంటనే చెల్లించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేయడం జరిగింది,గ్రూప్ 2 ,3 పోస్టులను పెంచి వెంటనే పరీక్షలు నిర్వహించాల్సిందిగా కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ,వలిగొండ మండల అధ్యక్షులు బోళ్ళ సుదర్శన్,జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, బీజేవైఎం భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, బీజేవైఎం ఉపాధ్యక్షులు హరీష్ రామకృష్ణ, మండల కార్యదర్శి మైసొల్ల మచ్చగిరి, మందులనాగరాజు,బర్ల మల్లేశం,వెంకటేశం, దండం మోహన్ రెడ్డి, రేగు శ్రీధర్,కీర్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఎస్ ఐ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోవటానికి కారణం అయినా తన పై అధికారి ని వెంటనే సస్పెండ్ చెయ్యాలి.

**-అంబేద్కర్ యూవజన సంఘం రాష్ట్ర కన్వీనర్ దమళ్ళ సత్యం, జి. శ్రీనివాస్**



**తరంగాలు /ఖమ్మం టౌన్**

ఎస్ ఐ. శ్రీ రాముల శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నానికి కారణమైన తన పై అధికారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.అంబేద్కర్యూవజనసంఘం రాష్ట్ర కన్వీనర్ దమళ్ళ సత్యం, శ్రీనివాస్ మాట్లాడుతూ.... అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నిస్వార్ధపరుడైన శ్రీరాముల శ్రీనివాస్ పై ఉన్నత అధికారులతోపాటు నలుగురు కానిస్టేబుల్ ల వేధింపుల వల్ల మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడని ఆవేదన వ్యక్తపరిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ప్రజాదరణ పొందుతూ సేవలందించిన ఒక దళిత ఎస్సై పై కక్ష సాధింపు చర్యగా కుల వివక్షత వేధింపులు చేయడం బాధాకర విషయమని అన్నారు. దళిత ఎస్సై పై కుల వివక్షత చూపిస్తూ తన ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించకుండా మానసిక ఒత్తిళ్లు గురి చేస్తూన్న అశ్వరావుపేట పోలీస్ ఉన్నతాధికారులపై మరియు ఆ నలుగురు కానిస్టేబుల్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు పెట్టి విధుల నుంచి బహిరస్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని దళిత సంఘాలతో ఉద్యమానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

## యూత్ కాంగ్రెస్ అవేస చిస్తీ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దగ్ధం



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ అధ్యక్షులు అవేస్ చిస్తీ మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం గద్దెనెక్కి 10సంవత్సరాల పాలనలో 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి నేటి వరకు ఉద్యోగాలు కల్పించలేదని అన్నారు. ఉద్యోగాలు కేంద్రంలో ఎవరైతే ఇస్తారో వాళ్ళను కాదనకుండ ఇప్పుడు బీజేపీ పార్టీ ధర్నాలు ఉద్యోగాలు కల్పించాలని ధర్నాలు చేయడం ఏంటని ప్రశ్నించారు.బీజేపీ కేవలం హిందూ ముస్లిం ఇండియా పాకిస్థాన్ గుడి మసీద్ అని చెప్పుడు తప్ప ఏ ఒక్క యువతకు ఉద్యోగాలు కల్పించలేదని, కేవలం కులాల మతాల పేరు మీద రాజకీయం చేయడం తప్ప చేసిందేమి లేదని మండి పడ్డారు. ఇక పోతే బీజేపీ వాళ్ళు దమ్ము ధైర్యం ఉంటే,కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ ఇంటి ముందు ధర్నాలు నిర్వహించాలని అన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే 6గ్యారంటీలు అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లుజారీ చేస్తూ ఉద్యోగాలు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ యేనని అన్నారు.మళ్ళీ ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే బీజేపీ వాళ్లకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, పడిగేలా ప్రదీప్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్, సలావొద్దీన్, బర్రె జహంగీర్, ఈరపాక నరసింహ, గంగా, పుట్ట గిరీష్, కైరంకొండ వెంకటేష్, రఘుబాబు, సాయికిరణ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటి చెట్టు మీద నుండి పడిన తోట ఆంజనేయులుని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ :**

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ యాదగిరిపల్లి వాసి ఇటీవల తాటి చెట్టు మీద నుండి పడి ఇంట్లో రెస్టు తీసుకుంటున్న తోట ఆంజనేయులుని పరామర్శించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య వారితో పాటుగా ఎంపీపీ చీర శ్రీశైలం 4వ వార్డు కౌన్సిలర్ సీసా విజయలక్ష్మి కృష్ణ ముక్కేర్ల మల్లేష్ యాదవ్ కౌన్సిలర్ భరత్ గౌడ్ దుబ్బల వెంకట్ రెడ్డి ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**

నీతిఆయోగ్ ఆస్పిరేషనల్ జిల్లా మరియు ఆస్పిరేషనల్ మండలం కార్యక్రమం లో భాగంగా, మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడిఓసి కార్యాలయం లోని సమావేశ మందిరం లో సంబందిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు కావలసిన విద్య, వైద్యం, పౌష్టిక ఆహారం ,వ్యవసాయం మరియు సామాజిక అభివృద్ధి తదితర అంశాలలో జిల్లా మరియు గుండాల మండల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ అంశాలలో అభివృద్దిని మరింత వేగవంతంగా సాదించటానికి " సంపూర్ణత అభియాన్" కార్యక్రమము ను జిల్లా స్థాయిలో 4 వ తేదిన మరియు గుండాల మండలం లో జూలై 5 వ తేదిన జరుగుతుంది అని తెలియచేసారు. రాబోయే మూడు నెలల కాలంలో ప్రణాళిక బద్దంగా సూచికలను నూరు శాతం సాదించటమే ఈ "సంపూర్ణత అభియాన్" కార్యక్రమము యొక్క ముఖ్య లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను సంబందిత జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్య శాఖకు సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహించి, గర్భిణి స్త్రీల నమోదు,రక్తపోటు మరియు మధుమేహం పరీక్షలు చేయాలని, పోషక ఆహారానికి సంబంధించి గర్భిణులకు సప్లమెంటరీ న్యూట్రిషన్ అందించాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి భూసార పరీక్షలు చేసి సాయిల్ హెల్త్ కార్డ్ రైతులకు అందించాలని, మహిళా సంఘాలకు రుణాలు అందించాలని సంబందిత అధికారులు వాటి అమలు పర్యవేక్షించి రాబోయే మూడు నెలల కాలంలో ప్రణాళిక బద్దంగా సూచికలను నూరు శాతం సాదించటమే ఈ "సంపూర్ణత అభియాన్" కార్యక్రమము యొక్క ముఖ్య లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, సిపిఓ శ్రీనివాస్ రావు, మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, వ్యవసాయ శాఖ ఏడి సాయి, CMO నాగ రాజశేఖర్ మరియు ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెల్లో నవనీత్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలి

**-రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రోడ్లు భవనాలు,పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి,చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వివిధ శాఖలకు సంబంధించి నియోజకవర్గంలో చేపడుతున్న పనుల పూర్తికి అధికారులు వ్యక్తిగత శ్రద్ధ చూపాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖచే నియోజకవర్గ పరిధిలో సిఆర్ఆర్, ఎంఆర్ఆర్, పిఎంజిఎస్ వై, ఎస్డీఎఫ్, సాట్స్, ఎన్ హెచ్ఎం, ఎంపిలాడ్స్, డిఎంఎఫ్టి, ఏపిసి, పిఎంఏఏజివై, జిపి వర్క్స్, ఇజిఎస్ తదితర గ్రాంట్ల క్రింద రూ. 11904.48 లక్షల అంచనాలతో 964 పనులు మంజూరు కాగా, 577 పనులు పూర్తయినట్లు, 91 పనులు పురోగతిలో వుండగా, 296 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదని తెలిపారు. పురోగతిలో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని, ఇంకనూ ప్రారంభం కాని పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.రోడ్లు, భవనాల శాఖచే ఇతర ప్లాన్, ప్లాన్, నాన్ ప్లాన్, ఆర్డీఎఫ్, ఎస్సిఎస్డీఎఫ్, ఎస్టీఎస్డీఎఫ్, సీఆర్ఎఫ్ పద్దుల క్రింద చేపట్టిన పనుల పూర్తికి కార్యాచరణ చేసి, పనుల పరిస్థితిపై నివేదిక సమర్పించాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి రోడ్లు భవనాల శాఖ స్వాధీనం చేసుకొనే రోడ్ల ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మంజూరు కావాల్సిన, ప్రభుత్వానికి డివియేషన్ కొరకు పంపాల్సిన పనుల వివరాలు సమర్పించాలన్నారు. ఏ ఏ రోడ్లకు కేంద్రం నుండి,ఏ ఏ రోడ్లకు రాష్ట్రం నుండి నిధుల సేకరణ చేయాలో కార్యాచరణ చేయాలన్నారు.నియోజకవర్గ పరిధిలో 13 ఆరోగ్య ఉపకేంద్రాలకు భవనాల నిర్మాణం చేపట్టగా,9 నిర్మాణాలు పూర్తి అయినట్లు, మిగతావి ప్రగతిలో ఉన్నట్లు అన్నారు.చెల్లింపులు హోల్డ్ లో ఉన్న పనులు, చాలా కాలం నుండి చెల్లింపులకు వేచివున్న పనుల వివరాలు సమర్పించాలన్నారు. స్థల సమస్యలు ఉన్న పనులు శాఖల సమన్వయం తో వెంటనే పరిష్కారం చేయాలని తెలిపారు. అభివృద్ధి పనులకు స్థల సేకరణ కు సహకరించాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వెంటనే పూర్తి చేయాలన్నారు.గ్రామ సభలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు భూసేకరణ వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇఇ వెంకట వేణు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి,నియోజకవర్గ మండలాల తహశీల్దార్లు, పీఆర్, ఆర్ అండ్ బి శాఖల డిఇ లు,ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో జరిగే దండోరా రథోత్సవం విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు ఎం మండల ఇంచార్జ్ మేడి శ్రీనివాస్ మాదిగ



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న నాయకత్వంలో ఆత్మకూరు(ఎం)మండల ఇంచార్జ్ మేడి శ్రీనివాస్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పనిచేస్తు వారి నాయకత్వం బలపరుస్తూనే. ఈనెల జూలై 7 తారీఖున హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరుగు 30 సంవత్సరాల దండోరా రథోత్సవాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలను చైతన్య పరుస్తూ రేపు జరిగే రథోత్సవాలను ఘనంగా జయప్రదం చేసుకోవాలని అలాగే ప్రతి ఇంట్లో ఉన్న మాదిగ బిడ్డ దండోరా జెండాలు ఎత్తు పట్టి ఇంటింటా సంబరాలు జరుపుకుంటూ మన డిమాండ్ ను గుర్తు చేసుకోవాలి. అలాగే మాదిగ దండోరా ఉద్యమంలో అమరులైన మృతవీరులను వారి కుటుంబాలను ఘనంగా సన్మానించుకోవడం అదేవిధంగా ఉద్యమ కోసం జైల్లో మగ్గి ఇబ్బందులు పడ్డ నాయకత్వానికి మేము అండగా ఉంటామని ధైర్యాన్నిస్తూ వారిని అభినందించి మెమొంటో శాలువాల తోటి సత్కరించుకోవడం జరుగుతుంది. అలాగే ఆత్మకూరు(ఎం)మండలం నుండి వెయ్యి డప్పుల తోటి తరలివెళ్లి మాదిగ సంస్కృతిని కూడా ప్రదర్శించాలని ఆత్మకూరు(ఎం)మండలం నుండి పెద్ద ఎత్తున ఈ సభకు తరలిరావాలని మేడి శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తుపుల స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కుమ్మరి కుంట్ల గణేష్ మాదిగ, వస్తుపుల ఎల్లయ్య మాదిగ, మేడి చంద్రయ్య మాదిగ, పంది రవీందర్ మాదిగ, మండల నాయకులు మేడి బాలకృష్ణయ్య మాదిగ, సంఘపాక స్వామి మాదిగ, సంఘపాక రాజమల్లు మాదిగ, మేడి నరేష్ మాదిగ, ఎడ్ల ఐలయ్య మాదిగ, కొమ్ము ముత్తయ్య మాదిగ, మేడి నరసింహారావు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ పాపారావు కుటుంబానికి సిబ్బంది చేయూత

**-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్చేతుల మీదిగా కుటుంబ**

**-సభ్యులకు ఫిక్స్ డిపాసిట్ సంబంధించి పాస్ బుక్ అందజేత**



**తరంగాలు -మహబూబాబాద్**

ఇటీవల గూడూరులో లారీ ప్రమాదంలో మరణించిన ధనసరి పాపారావు (2018బ్యాచ్ ) వారి తోటి సహోద్యోగి కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయానికి వచ్చిన పాపారావు బ్యాచ్ కు చెందిన సిబ్బంది అంతా కలిసి రెండు లక్షల 25 వేల రూపాయలు విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి తమ వంతు ఆర్థిక భరోసా కల్పించారు. వారు సేకరించిన డబ్బులతో పాపారావు పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. ఈ పాలసీ కు సంబంధించిన పాస్ బుక్ ను నేడు మొహబ్బత్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏఆర్. డిఎస్పి శ్రీనివాస్ 2018 బ్యాచ్ సిబ్బంది.కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పణ

**తరంగాలు న్యూస్/తొర్రూర్**

బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈరోజు తొర్రూరు లో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈసందర్భంగా బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్ మాట్లాడుతూ

నీళ్ళు – నిధులు – నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం అని, గత BRS ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున BJYM గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల



పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. అని ఆవేదన వ్యక్తం చేశారు.

1. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి.
2. గ్రూప్ – 2, గ్రూప్ – 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి.
3. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను Post-pone చేసి నూతన తేదీలను ప్రకటించాలి.
4. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలి.
5. పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న G.O. No. 46ను వెంటనే రద్దు చేయాలి.
6. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి. పై డిమాండ్ లను ప్రభుత్వం పరిశీలించి నెరవేర్చాలని లేని పక్షంలో బీజేవైఎం ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి పూనుకోవల్సి ఉంటుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బీజేవైఎం తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, బీజేపీ, బీజేవైఎం నాయకులు సిహెచ్. విజయ్ కుమార్, పప్పుశెట్టి సంతోష్, శీలం శ్రీనాథ్, నడిగడ్డ సందీప్, కుమ్మరికుంట్ల శివ, మచ్చ ఉదయ్, నాగేష్ నాయక్, కె. రాంమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇక నుంచి ఆన్‌లైన్‌లో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల స్వీకరణ

**తరంగాలు /హైదరాబాద్ :**

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను ఇక నుంచి ఆన్ లైన్ లో స్వీకరించనున్నారు. సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందు కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్ సైట్ ను రూపొందించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ వెబ్ సైట్ ను మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పెట్టిన నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇక ముందు ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను ఈ వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖ ను జత చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అప్లికేషన్ లో సంబంధింత దరఖాస్తు దారుల బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్‌లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆన్ లైన్ ద్వారా అప్లికేషన్ ను సంబంధిత ఆస్పత్రులకు పంపించి నిర్ధారించుకుంటారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే సీఎంఆర్ ఎఫ్ అప్లికేషన్ ను ఆమోదించి చెక్ ను సిద్ధం చేస్తారు. చెక్ పైన తప్పని సరిగా దరఖాస్తుదారుడి అకౌంట్ నెంబర్ ను ముద్రిస్తారు. దీని వల్ల చెక్ పక్కదారి పట్టే అవకాశం ఉండదు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు చెక్ లను స్వయంగా దరఖాస్తుదారులకు అందజేస్తారు. ఈ నెల 15 తర్వాత సీఎంఆర్ఎఫ్ ధరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా మాత్రమే స్వీకరిస్తారు. https//cmrf.telangana.gov.in సైట్ లో దరఖాస్తు అందుబాటులో ఉంటుంది.

## బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఆపి, సింగరేణికే కేటాయించాలి వామపక్షాల డిమాండ్.. ధర్నా



**వనపర్తి తరంగాలు**

బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఆపి, సింగరేణికి అప్పగించాలని సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ వేలంకు నిరసనగా వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఈనెల 5వ తేదీన వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో ఐదవ తేదీన జరిగే ధర్నా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందన్నారు. రక్షించుకోవలసిన అవసరం ప్రజలపై ఉందన్నారు. దేశంలో రాష్ట్రంలో బొగ్గు గనుల వేలానికి కేంద్రం తెర తీసిందన్నారు. రాష్ట్రంలోని సింగరేణి దేశానికే తలమానికమన్నారు. వాటిని వేలం వేసి ప్రైవేట్ సంస్థలకు అప్పగించి కార్మికుల కడుపు కొట్టే కుట్ర చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే కార్మికులకు సంక్షేమం, న్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర విధానాలకు నిరసనగా వాపక్ష పార్టీలు అన్ని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపునిచ్చాయన్నారు. సిపిఐ, సిపిఎం, సిపిఎంఎల్ మాస్ లైన్ తదితర పార్టీల నాయకులు కార్యకర్తలు కార్మికులు బుద్ధి జీవులు పెద్ద ఎత్తున పాల్గొని ఐదవ తేదీ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోష, రమేష్, గోపాలకృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముండ్ల రాజు, ఆర్. ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెద్దమందడి తరంగాలు**

పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో మోజర్ల, మద్దిగట్ల, మంగంపల్లి, గ్రామాలలో ఏర్పాటు చేయించిన హైమాస్ట్ లైట్లను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇలాంటి హైమాస్ట్ లైట్లు అవసరమని దాతలు ముందుకు వచ్చి గ్రామాలలో ఇలాంటి లైట్లు ఏర్పాటుచేసి వెలుగులు నింపాలని ఆయన కోరారు.

# దాతృత్వాన్ని చాటుకున్న మంత్రి కోమటిరెడ్డి

**-బాలుడి వైద్య ఖర్చులకు రూ. 50 వేల ఆర్థిక సహాయం**

**-కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ**

**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన కుమారుడి పేరు మీద ఏర్పాటు చేసిన ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి, ఎంతోమంది పేద విద్యార్థులకు అండగా నిలిచి, నిరుపేదల ఆపద్బాంధవుడు అని పేరుగాంచి, పేద ప్రజల మన్ననలు పొందిన రాష్ట్ర రోడ్లు, భవనాలు



మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన పరిగల మధు కుమారుడు యశ్వంత్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇట్టి విషయాన్ని యూత్ కాంగ్రెస్ నాయకుడు బైరెడ్డి సందీప్ రెడ్డి మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారికి రూ. 50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాలుడి తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని నింపిన మంత్రి కోమటిరెడ్డి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేయూ వీసీ కొరకు సెర్చి కమిటీని వెంటనే నియమించాలి

**-వర్సిటీల్లో వెంటనే టీచర్ల నియామకాలు చేపట్టాలి**

**-ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయసు పెంచాలి.**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని కలిసిన ఆకుట్ బాధ్యులుకాకతీయ యూనివర్సిటీ వీసీ నియామకం కొరకు వెంటనే సెర్చి కమిటీనీ వేయాలని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్శిటీ టీచర్స్ (అకుట్) బాధ్యులు వేం నరేందర్ రెడ్డినీ హైద్రాబాద్ లోని ఆయన స్వగృహంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అకుట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రొ టీ. శ్రీనివాస్, డా. మామిడాల ఇస్తారీ లు మాట్లాడుతూ అన్ని యూనివర్సిటీల్లో వీసీ ల నియామకం కొరకు సెర్చి కమిటీలు ఏర్పాటయినా కేయూ కు మాత్రం సెర్చి కమిటీ ఇంకా వేయనట్లు వార్తలు రావడంతో వెంటనే కేయూ కు సెర్చి కమిటీనీ వేయాలని గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి నీ కోరినట్లు తెలిపారు. విద్యార్థుల, టీచర్ల మరియు నాన్ టీచింగ్ ఉద్యోగుల అనేక దీర్ఘ కాలిక సమస్యలు కేయూ లో నెలకొని వున్నాయని వాటిని పరిష్కరించడానికి పూర్తి స్థాయి పాలక మండలి అవసరమని వెంటనే పూర్తి స్థాయి పాలక మండలి నియమించి, సెర్చి కమిటీ పూర్తి చేసి వీసీ నీ



నియమించాలని అన్నారు.

**టీచర్ల పదవీ విరమణ వయసు పెంచాలి...**

దేశంలో 7 రాష్ట్రాల్లోని యూనివర్సిటీల్లో టీచర్ల పదవీ విరమణ వయస్సు 60 నుండి 65 కు పెంచారని, ఇంకా 8 రాష్ట్రాల్లోని యూనివర్సిటీల్లో 60 నుండి 62 కు పెంచారని అన్నారు. పక్కనే గల ఆంధ్రప్రదేశ్ లో కూడా పదవీ విరమణ వయసు పెంచారని, గత ప్రభుత్వం ప్రభుత్వ అన్ని శాఖల ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచి కేవలం యూనివర్సిటీ టీచర్ల పదవీ విరమణ వయసు పెంచలేదని తద్వారా యూనివర్సిటీల్లో టీచర్లు లేక విద్యా ప్రమాణాలు కుంటుపడుతున్నాయని అన్నారు. వెంటనే పదవీ విరమణ వయసు పెంచి యూనివర్సిటీలను కాపాడాలని అన్నారు.

**వర్సిటీల్లో నూతన నియామకాలు చేపట్టాలి...**

గత 15 ఏళ్లుగా వర్సిటీల్లో టీచర్ల నియామకాలు జరగలేదని అంతేకాకుండా ప్రతి సంవత్సరం వర్సిటీల్లో చాలా మంది టీచర్లు రిటైర్ అవుతున్నారని అన్నారు. కేయూలో 400 కు పై చిలుకు రెగ్యులర్ టీచర్లు వుండాల్సి వుండగా ప్రస్తుతం 83 మంది టీచర్లు మాత్రమే వున్నారని, చాలా మంది విద్యార్థులు డాక్టరేట్ లు సంపాదించి నిరుద్యోగులుగా వున్నారని వెంటనే అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు జరిపి ప్రభుత్వ యూనివర్సిటీలను కాపాడే అవసరం వుందని అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి కేయూ కు పూర్తి స్థాయి పాలక మండలి, సెర్చి కమిటీ మరియు వీసీ నియామకం త్వరలో చేపడుతామని హామీ ఇచ్చినట్లు ప్రొ. టీ శ్రీనివాస్, డా మామిడాల ఇస్తారీ లు తెలిపారు. వేం నరేందర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన వారిలో అధ్యక్ష కార్యదర్శులు ప్రొ టీ. శ్రీనివాస్, డా. మామిడాల ఇస్తారీ లతో పాటు అకుట్ సంయుక్త కార్యదర్శి డా కిషోర్ కుమార్ లు వున్నారు.

# రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ మెంబర్ గా ఎన్నికైన డా ఇస్తారీ

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

లండన్ లోని ప్రతిష్ఠాత్మక రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ కు డా మామిడాల ఇస్తారీ మెంబర్ గా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ, లండన్ నుండి ఈ మెయిల్ ద్వారా సమాచారం వచ్చిందని డా ఇస్తారీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా బయాలజీ విభాగంలో పరిశోధనలు గావించే ప్రొఫెసర్లు దీనికి మెంబర్లుగా ఎన్నికవుతారు. కాకతీయ యూనివర్సిటీ జంతు శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డా ఇస్తారీ రాయల్ సొసైటీ ఆఫ్ బయలాజీ



సభ్యునిగా ఎన్నికవడంతో వర్సిటీ ప్రొఫెసర్లు పలువురు ఆయన్ను అభినందించారు. డా ఇస్తారీ ఇప్పటికే 100 కు పైగా పరిశోధనా పత్రాలను ప్రచురించారు. నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్ లాంటి అంతర్జాతీయ జర్నల్స్ లో కూడా గతం లో డా ఇస్తారీ పరిశోధనా పత్రాలు ప్రచురించారు. ఇటీ వల రెండు పేటెంట్ లు కూడా పొందినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 10 మంది విద్యార్థులు డా ఇస్తారీ వద్ద పీ.ఎచ్.డీ పూర్తి చేసారు. అమెరికా లో సీ. వీ రామన్ ఫెలోషిప్ ద్వారా పీ.డీ.ఎఫ్ కూడా పూర్తి చేసారు చైనా, స్పెయిన్, మలేషియా, సింగపూర్ లాంటి దేశాల్లోని వివిధ యూనివర్సిటీ లో పరిశోధనా పత్రాలను ప్రచు రించారు. ఈ సందర్భంగా డా ఇస్తారీ నీ పలువురు అభినందించారు.

# సమస్యల పరిష్కారం దిశగా అడుగులు







-మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణ...
-పాఠశాల పిల్లలతో మమేకమైన ఎమ్మెల్యే....
-ఎల్ బి తండాలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం....
-ఉప్పరగూడెం లో నూతన గ్రంథాలయ భవనం ప్రారంభం...
-వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి...



**తరంగాలు ప్రతినిధి/పాలకుర్తి:**
పాలకుర్తి నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంతో అడుగులు ముందుకు వేస్తున్నారు. బుధవారం మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పెద్ద వంగర మండల పరిధిలోని ఉప్పరగూడెం, ఎల్బి తండా, అవుతపురం, చిట్యాల గ్రామాలలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎల్ బి తండా లో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఉప్పరగూడెం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం అదే గ్రామంలో నూతన గ్రంథాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. చిట్యాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై ఆప్యాయంగా పలకరించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంతో పలు గ్రామాలు పర్యటిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మరింత చేరువ కావాలని ఉద్దేశంతో నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి వారి సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వాలు గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ పెన్షన్ ఉద్యోగిపై చర్యలేవి?

- విధుల దుమ్మా పై చర్యలు లేవు.
-నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారా?!...
-చర్యలకు వెనుకడుతున్న జిల్లా గ్రంధాల శాఖ అధికారి.!
-పెన్షన్ రికవరీ అయ్యేనా?!?..
-కలెక్టర్ దృష్టి సారించేనా!?...

**తరంగాలు-ఖమ్మం:**
కాపాడే వాడు మన వాడైతే ఆ శాఖ ఉద్యోగి ఏ తప్పు చేసిన ఒప్పు గానే కనబడుతుంది అనడానికి నిదర్శనం జిల్లా గ్రంధాలయ శాఖ అధికారి తీరే నిదర్శనం. కొనిజర్ల మండల కేంద్రమైన కొనిజర్ల గ్రామంలో నడపబడుతున్న గ్రంథాలయంలో విధులు నిర్వహిస్తున్న గ్రేట్-3 ఉద్యోగి నెలల తరబడి విధులకు హాజరవకపోవడంతో చర్యలు తీసుకోవాల్సిన జిల్లా గ్రంధాలయ శాఖ అధికారి, ఉద్యోగి పై శాఖపరమైన చర్యలకు వెనకాడడం పలు అనుమానాలకు తావిస్తోంది. టీఎస్పీఎస్సీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ టు పరీక్ష సమయం ఇప్పటికే ప్రకటించింది. మండల నిరుద్యోగులకు అందుబాటులో ఉండి, విధులు చక్కబెట్టవలసిన ఉద్యోగి లైబ్రరీ తీయకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న చర్యలు తీసుకోవాల్సిన జిల్లా అధికారి, చర్యలకు వెనకాడుతున్నట్లు తెలుస్తోంది. 'డ్యూటీకి రాను

జీతం తీసుకుంటా' కలరింగ్ ఇస్తూ, ఉద్యోగి మరుసటి రోజు కూడా విధులకు హాజరువకపోవడంతో ఆ శాఖ జిల్లా అధికారి అండదండలు ఉద్యోగికి మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది. చర్యల్లో భాగంగా ఉద్యోగికి నోటీసులు ఇచ్చి, తూతూ మంత్రంగా చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.




**పెన్షన్ రికవరీ అయ్యేనా!?...**
కొనిజర్ల గ్రంథాలయ శాఖ ఉద్యోగి విధులలో జాయిన్ అయిన దగ్గర్నుంచి ఇప్పటివరకు దివ్యాంగుల పెన్షన్ పొందుతున్నాడు. ఇప్పటివరకు తను ప్రభుత్వ ఖజానా నుండి అక్రమంగా దివ్యాంగుల ఆసరా పెన్షన్ రూపంలో రెండు లక్షలకు పైగా విత్ డ్రా చేసినట్టు తెలుస్తోంది. పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ జీవో నెంబర్ 17, 2014 ప్రకారం ప్రభుత్వ మూడు ఎకరాల తడి భూమి, ఏడున్నర ఎకరాల మెట్ట భూమి కలిగిన వ్యక్తులు. ఉద్యోగులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, వైద్యులు, వ్యాపార సంస్థ నిర్వహించే వ్యక్తులు ప్రభుత్వం విచ్చే ఆసరా పెన్షన్ తీసుకోవడానికి అనర్హులు. ఓ ఉద్యోగ ఉద్యోగం పొందే నాటికి దివ్యాంగుడు అయి ఉంటే ప్రభుత్వ జీతభత్యంతో పాటుగా, వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ లు ఇస్తుంది. ఇవన్నీ తెలిసిన, బాధ్యత కలిగిన ఉద్యోగ అయి ఉండి ఓ పక్క విధులకు హాజరు అవ్వకుండా జీతం తీసుకుంటూ, మరోపక్క దివ్యాంగుల పెన్షన్ తీసుకోవడంపై జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ అధికారులు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని పలువురు సీనియర్ సిటిజన్స్ కోరుతున్నారు.

**ఉద్యోగి తీరుపై...**
**ఇంటిలిజెన్సీ అధికారులు ఆరా...**
అక్రమంగా దివ్యాంగులు పెన్షన్ తీసుకుంటు, విధులకు హాజరవకుండా దుమ్మా కొడుతున్న కొనిజర్ల మండల గ్రంథాలయ ఉద్యోగి తీరుపై ఇంటిలిజెన్సీ అధికారులు ఆరా తీశారు. ఇప్పటివరకు అక్రమంగా ఎంత పెన్షన్ తీసుకున్నాడు? ఉద్యోగి విధులకు ఎప్పటి నుంచి హాజరు అవ్వట్లేదు? సహకరిస్తున్న జిల్లా అధికారులు ఎవరు? అనే విషయాలపై ఇంటిలిజెన్సీ అధికారులు ఆరా తీశారు. తదుపరి చర్యలు నిమిత్తం ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు తెలుస్తోంది.

# తాళాలు ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తున్న దొంగలు





**-వరంగల్ ఎసిపి నంది రామ్ నాయక్**

**వరంగల్ బ్యూరో తరంగాలు**

వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ప్రెస్ మీట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ ఏసీపీ నందిరాం నాయక్ మాట్లాడుతూ ఇటీవల కాశీబుగ్గలో దొంగతనాలకు పాల్పడిన నిందితుడి పేరు కనుక రాజబాబు తండ్రి కన్నయ్య వయసు 45 సంవత్సరాలు కులం కొండ కోయ వృత్తి వడ్రంగి పని నివాస గ్రామం రామచంద్ర పాలెం మండలం కోట ఉన్న జిల్లా అనకాపల్లి,నిందితుడు వడ్రంగి పని చేసేవాడు. విళ్ళు ముగ్గురు అన్నదమ్ములు ఇతడు చదువుకోలేదు, అతనికినర్సీపట్నంలో సత్తిబాబు బ్రహ్మమనే ఇద్దరు దొంగలు పరిచయమైనారు. తర్వాత మీరు ముగ్గురు కలిసి ఎలమంచిలి,నర్సీపట్నం చోడవరం రాయికతంలో సుమారు 20 దొంగతనాలు చేసి జైలు కెళ్ళినారు తర్వాత నిందితుడికిమద్యానికి బానిపై పేకాట, ఆడడం వ్యసనంగా మారింది. అతను సింగిల్ గా అనకాపల్లి మాడుగుల కోటవురట్ల లలో దొంగతనాలు చేస్తూ దొంగతనం చేసిన డబ్బులు అన్నీ కొండ అగ్రహారం బొడ్డుపల్లి ఊర్లలో ఈ ఏకా కొత్త ఆటలలో డబ్బులు ఖర్చు చేసేవాడు అదే క్రమంలో సుమారు 15 రోజుల క్రితం నిందితుడు పిడుగురాళ్ల టౌన్ లో ఒక కిరాణా షాపులో అర్ధరాత్రి దొంగతనం చేస్తుండగా అక్కడ ప్రజలు పట్టుకొని అతన్ని కొట్టి ట్రైన్ ఎకిచగా, అతని లైన్ లో టీటీ టికెట్ లేదని వరంగల్ లో దింపి వెళ్లారు. తర్వాత అది రోజు రాత్రి నిందితుడుతనకు తాగడానికి జల్సాలకి డబ్బులు లేవని ఏదైనా ఇంట్లో దొంగతనం చేద్దాం అని నిశ్చయించుకొనికాశిబుగ్గ లోని వివేకానంద కాలనీ అర్ధరాత్రి తిరుగుతూ అక్కడ ఒక ఇల్లు గేటుకి తాళం వేయడం చూసి గోడ దూకి 10 తులాల కాళ్ళ వెండి పట్టీలు, 50 వేల రూపాయల నగదు దొంగతనం చేసి తీసుకొని మద్యం తాగుతూ..లోపటికి వెళ్లి అక్కడే ఉన్న ఒక రాడుతో ఇంటి తలుపులు పగలగొట్టి ఆ బెడ్ రూమ్ లో ఉన్న కబోర్డ్ లో సుమారు జల్సాలకి వాడుకున్నాడు పట్టీలు తన వద్ద ఉంచుకున్నాడు తర్వాత రాత్రి వరంగల్ బస్టాండ్ లో పడుకొని ఉండగా ఉదయం పక్కనే కూర్చున్న ఒక లేడీ బస్సు గురించి వెయిట్ చేస్తుండగా పక్కనే బ్యాగులో పర్సు లో ఉన్న సుమారు రెండున్నర తులాల బంగారు ఆభరణాలు ఉన్న పర్సుని దొంగతనం చేసినాడు అది తన వద్ద ఉంచుకొని,ఆరోజు కూడా రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఉండి మళ్లీ అర్ధరాత్రి కాశీబుగ్గలోని వివేకానంద కాలనీలో ఏదైనా ఇంట్లో దొంగతనం చేద్దామని తిరుగుతుండగా వివేకానంద కాలనీ రోడ్ నెంటర్ సెవెన్ లో ఒక ఇంటి గేట్ కి తాళం వేసిఉండడం చూసి గోడ దుకి ఇల్లు తలుపులు రాడు సాయంతో పగలగొట్టి లోపల బీరువా నీ కూడా పగలగొట్టి అందులో ఉన్న ఐదు లక్షల రూపాయలు,సుమారు 10 తులాల బంగారు ఆభరణాలని దొంగతనం చేసి అక్కడ్నుంచి వరంగల్ రైల్వే స్టేషన్ కి వచ్చి ట్రైన్ లో హైదరాబాద్ కెళ్ళి హైదరాబాద్ నుండి తన సొంత ఊరు రామచంద్రపాలెం కి వెళ్ళినాడు. అక్కడ ఈ ఐదు లక్షల డబ్బులలో మద్యం మరియు తన జల్సాలకి డబ్బులు వాడుతూ అగ్రహారం బొడ్డుపల్లి లో పేకాట, కోలాట ఆడి సుమారు 3.5 లక్షల రూపాయలు ఖర్చు చేసినాడు. తర్వాత అక్కడ కొన్ని రోజుల నుండి పోలీసు వాళ్ళు తమ ఇంటి వైపు తిరుగుతూ ఉండడం చూసి భయపడి తన వద్ద ఉన్న బంగారు నగలను మరియు మిగతా డబ్బులు తీసుకొని, కొన్ని రోజులు వరంగల్ లోఉండి ఎవరికి అనుమానం రాకుండా ఏదైనా షాపులో అమ్మి డబ్బులు తీసుకొని హైదరాబాద్ వెళ్లాలని అనుకొనిమంగళవారం వరంగల్ బస్టాండ్ ఏరియాలో తిరుగుచుండగా పోలీసులు అనుమానం వచ్చి బ్యాగు చెక్ చేయగా అందులో బంగారం నగలు చూసి అడగగా తాను కాశీబుగ్గ ఏరియాలో, బస్టాండ్ లో దొంగతనం చేసిన బంగారం ఆభరణాలు, నగదు ఇదేనని చూపించినాడు.నిందితుడి నుండి దొంగతనం చేసిన సొత్తుని యదావిధిగా 12 % తులాల బంగారు ఆభరణాలు, 10.తులాల వెండి తాళ్లపట్టీలు మరియు రెండు లక్షల నగదు నిందితుడి నుండి స్వాధీన పరచుకోవడం జరిగింది ఈ దొంగను పట్టుకున్న సీఐ శివ కుమర్, ఎస్సై వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి, శివ, ఉపేందర్ వీరిని ఏసీపీ నంది రామ్ నాయక్ అభినందించారు

# కాంగ్రెస్ నాయకులకు రాజకీయ జీవితం ఇచ్చింది గులాబీ పార్టీయే

**-కాంగ్రెస్ నాయకులకు రాజకీయ అవగాహన లేదు**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

భారత రాష్ట్ర సమితి హనుమకొండ జిల్లా కార్యాలయంలో నాయకులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో 45వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ...కాంగ్రెస్ నాయకులకు రాజకీయ అవగాహన లేదు.నిన్న ప్రెస్‌మీట్‌లో ఉన్నవారిలో చాలా మందికి వారికి రాజకీయ జీవితం ఇచ్చింది గులాబీ పార్టీయే. మా పార్టీ వల్లే వారికి గుర్తింపు. కాంగ్రెస్ నాయకులు 6 నెలల్లో నగరంలో తట్టెడు మట్టిపోయలేదు. వారికి ఓరుగల్లుపై చిత్తశుద్ధి ఉంటే... కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తామంటే ఎందుకు మాట్లాడలేదు. జెండా మార్చంగానే గొంతు మారింది, కళా తోరణంపై పోరాడింది మేము. కాంగ్రెస్ నాయకులు చవటలు, దద్దమ్మలు. ఎందుకంటే నగరానికి ఈ వారు తెచ్చిన నిధులు ఎన్ని. ముఖ్యమంత్రి వస్తే నగరానికి వరాలు ఇస్తారు. దాని మీదే మా పార్టీ మాజీ ఎమ్మెల్యేలు నిధుల గురించి ప్రశ్నించారు. దానికే ఉలికిపాటు ఎందుకు.ముఖ్యమంత్రి కేవలం ప్రైవేట్ ఆస్పత్రి ఓపెనింగ్ వచ్చారు తప్ప. జిల్లా అభివృద్ధి సమీక్షించేందుకు రాలేదు. కనీసం వరదల మీద చర్చలేదు. మేము చేసిన పనులపై చర్చించారు తప్ప నగరానికి కొత్తగా చేసింది ఏమీ లేదు. రివ్యూ మీటింగ్ పెట్టారు కానీ నిధుల విడుదల ఊసే లేదు. కాంగ్రెస్ నాయకులకు దమ్ము ఉంటే నిధులు తేవాలి. మాది పోరాటాల, ఉద్యమం పార్టీ, అబద్ధాల పునాది మీద కాంగ్రెస్ పార్టీ పెరిగింది, అధికారంలోకి వచ్చింది.కాంగ్రెస్ నాయకులవి ప్రజల తరపున మాట్లాడే మొఖాలా, వారికి నగరం మీద కనీస అవగాహన ఉందా, వరంగల్ బిడ్డలు కాదా.. కొట్లాడారా, మీరు ముఖ్యమంత్రి ని నిధులు అడిగారా, కాంగ్రెస్ నాయకుల కబ్జాలను బయటకు తీస్తాం, వారి



చరిత్రలు అందరికి తెలుసు, నగరం పై మీకున్న విజన్ ఏందీ. మీకు రాజకీయ పరిపక్వత లేదు, మీ పాలన ఏంది, ఎం చేయాలను కుంటున్నారు... చర్చకు సిద్ధం... మీరు ఎన్ని నిధులు ప్రభుత్వం నుంచి విడదల తెచ్చారో చెప్పండి, మీ స్వంత లబ్ది కోసం మాట్లాడుతున్నారు, స్థాయి కి మించి మాట్లాడుతున్నారు.

**-భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు వీరేందర్ మాట్లాడుతూ**

కాంగ్రెస్ నాయకుల ప్రెస్ మీట్ చూస్తే సిగ్గు అనిపించింది. కేవలం నాయిని రాజేందర్ రెడ్డి కోసం మెప్పు కోసం, నామినేటెడ్ పదవి పదవుల కోసమే ప్రెస్ మీట్ పెట్టారు తప్ప నగర అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు. ఆ పార్టీలో ఉన్న నాయకులకు గులాబీ కండువా నే పదవులు ఇచ్చింది. వారిలో రాజకీయ విలువలు, చిత్త శుద్ధి లేదు. వారు, వారి పార్టీ 6 నెలల్లో చేసింది ఎం లేదు. గత ప్రభుత్వం, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తెచ్చిన నిధులతో కొనసాగుతున్న పనులనే మళ్లీ ప్రారంభించినట్లు చెబుతున్న తీరును చూస్తే మాకు పుట్టిన బిడ్డను వారి బిడ్డ అని చెప్పుకొని తిరుగుతున్నట్లు ఉంది, నవ్వొస్తోంది. ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న నాయకులు, ఉమ్మడి జిల్లా మంత్రుల ఈ జిల్లాకు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి. మాది ప్రజాపాలన అని చెబుతున్న కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తోంది. నిర్భంధాలను విధిస్తోంది. నాడు మాయమాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. మరి ప్రజా పాలన అంటే ప్రజల నుంచి వినతులు తీసుకోవాలి కదా తీసుకున్నారా... కనీసం కలవలేదు. కాంగ్రెస్ నాయకులు అవకాకులు చేవాకులు పేలారు, ఇప్పడి కైనా బుద్ధి తెచ్చుకొని ప్రజల కోసం మాట్లాడండి, నిధులు తీసుకురండి, కాంగ్రెస్ 6 గ్యారంటీ అమలు చేసేంత వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది.

సమావేశంలో కార్పొరేటర్లు సంకు నర్సింగ్, ఇమ్మడి లోహిత రాజు, రంజిత్ రావు, చెన్నం మధు, దివ్యారాణి రాజు నాయక్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, ఉడతల సారంగపాణి,ఖుద్దూస్, సంపత్ రెడ్డి, కనకరాజు, పరుశురాములు,బండి రజినీకాంత్ విద్యార్థి నాయకులు సౌరం రఘు, బైరపాక ప్రశాంత్, వీరస్వామి, రంజిత్,మహమూద్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ బలరాం నాయక్ కే ఇవ్వాలి

**-కాంగ్రెస్ అధిష్టానానికి**

**-ఆదివాసి గిరిజన సంఘాల వినతి**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన ఐక్య సంఘాల ముఖ్య నాయకుల సమావేశం హనుమకొండలోని హరిత కాకతీయ హొటల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు నవీన్ నాయక్ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా తుడుం దెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సిద్ధబోయిన లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరిక బలరాం నాయక్ కాంగ్రెస్ పార్టీలో కేంద్ర సహాయ మంత్రిగా, పార్టీ కోసం కష్టపడే వ్యక్తిగా పార్టీ నాయకులకు విధేయుడిగా సేవలందించాడని అన్నారు.తన రాజకీయ ప్రస్థానంలో కార్యకర్తలు నాయకులను కలుపుకుపోయి పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ నుండి ఎంపీగా గెలిపొందినట్లు తెలిపారు. సామాజిక వర్గాల కోసం పనిచేసే వ్యక్తిత్వం కలిగిన బలరాం నాయక్ కు టిపిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కర్గే,జాతీయ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లిఖితపూర్వకంగా అదిస్టానానికి పంపించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యూనివర్సిటీ విద్యార్థి పరిషత్ బాబురావు, సమ్మూలాల్ నాయక్, ఐటీసీఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ నందా నాయక్, సామల నాయక్ దూరమత్య లింగం, వీరమ్మ, రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో జింక మృతి



**అచ్చంపేట తరంగాలు**

నాగర్ కర్నూలు జిల్లా

అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని శివ సాయి నగర్ ప్రాంతంలో చుక్కల జింకపై కుక్కలు దాడి చేసి చంపి వేశాయి. జింకను వెంటాడిన కుక్కల దాడినుంచి తప్పించుకునే క్రమంలో జింక ఇండ్ల మధ్యకురాగా కుక్కలు వెంబడించి తీవ్రంగా గాయపరచడంతో అక్కడికక్కడే మృతి చెందింది. అటవీ శాఖ అధికారులకు సమాచారం కాలనీవాసులు ఇవ్వడంతో మృతి చెందిన జింకను అక్కడినుంచి వాహనంలో తరలించి అనంతరం దాన్ని ఖననం చేస్తామని అటవీశాఖ అధికారులు తెలిపారు. కలవనివాసులు శివ సాయి నగర్ కాలనీ మరియు అచ్చంపేట పట్టణ ప్రాంతంలో తీవ్రంగా కుక్కలు విపరీతంగా సంచరిస్తున్నాయి కుక్కల బారి నుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గతంలో చాలామందిని కుక్కలు దాడి చేసి తీవ్ర గాయాలు చేశాయి అచ్చంపేట పట్టణంలో కుక్కల బెడద విపరీతం కావడంతో వాటిని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు

## అడిషనల్ కలెక్టర్ ను సన్మానించిన బచ్చు రాము



**వనపర్తి తరంగాలు**

పదవి విరమణ పొందిన అడిషనల్ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులను మంగళవారం వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బచ్చురాము మాట్లాడుతూ రెక్కాడితే డొక్కాడని కుటుంబంలో జన్మించిన చీర్ల శ్రీనివాసులు కష్టపడి చదివి డిప్యూటీ తహసిల్దార్ స్థాయి నుండి అడిషనల్ కలెక్టర్ స్థాయి వరకు అంచలంచెలుగా ఎదిగి పుట్టిన ఊరికి పని చేసిన ప్రాంతానికి, తన వృత్తికి మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అని శేష జీవితం కుటుంబ సభ్యులతో గడుపుతూ సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని భగవంతుడు చీర్ల శ్రీనివాసులకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని బచ్చు రాము ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ సీతారాములు, బండారు కుమారస్వామి, విజయ సాగర్, రాయన్న, బక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రీలోకి వచ్చి 8 ఏళ్లు

## ఇప్పటివరకు లిప్ లాక్ సీన్ చేయని కీర్తి సురేష్.



ప్రస్తుతం ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్?గా తనకంటూ ఓ గుర్తింపు రావాలంటే కచ్చితంగా గ్లామర్ రోల్స్ చేయాల్సిందే. నో రొమాంటిక్ సీన్స్ అంటూ రూల్స్ పెట్టుకుంటే మాత్రం ఆఫర్స్ అంతగా రావనేది ఇప్పుడు సినీరంగుల ప్రపంచంలో వినిపిస్తున్న మాట. అందుకే ఇన్నాళ్లు ట్రెడిషనల్ పాత్రలతో ప్రేక్షకులకు దగ్గరైన హీరోయిన్.. ఇప్పుడు గ్లామర్ రోల్స్ చేసేందుకు రెడీ అవుతున్నారు. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎంతో సంప్రదాయంగా బొద్దుగా కనిపించే రాశీ ఖన్నా ఇప్పుడు హిందీ మూవీ కోసం రూల్స్ బ్రేక్ చేసింది. అలాగే ఇప్పుడిప్పుడే హీరోయిన్ మృణాల్ సైతం గ్లామర్ రోల్స్ చేసేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. కానీ ఓ స్టార్ హీరోయిన్ మాత్రం ఇండస్ట్రీలోకి వచ్చి 8 ఏళ్లైనా ఇప్పటివరకు ఒక్క లిప్ లాక్ చేయలేదు. మొదటి సినిమాతో సూపర్ హిట్ అందుకున్నా.. రెండవ సినిమాతో ఏకంగా జాతీయ స్థాయిలో ఉత్తమ నటిగా అవార్డ్ అందుకుంది. ఒక్క సినిమాతోనే పాన్ ఇండియా సినీ ప్రియులకు దగ్గరైంది హీరోయిన్ కీర్తి సురేష్. తొలి సినిమా నేను శైలజ మూవీతో తెలుగు తెరకు పరిచయమై యూత్ లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఇక మహానటి సినిమాతో సావిత్రి పాత్రలో అద్భుతమైన నటన కనబర్చి ఉత్తమ నటిగా నేషనల్ అవార్డ్ అందుకుంది. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఆ తర్వాత ఇండస్ట్రీలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాల్లో నటిస్తూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. కీర్తి కెరీర్ లోనే అత్యుత్తమ సినిమాగా నిలిచింది మహానటి. తెలుగులో అరడజనుకు పైగా సినిమాల్లో నటించింది. అయితే కీర్తి నటనకు.. ప్రతిభకు సరైన పాత్రలు, అవకాశాలు రావడం లేదనే విషయం తెలిసిందే. చాలా కాలంపాటు వరుసగా హిట్స్ అందుకుంటున్న కీర్తి.. దసరా సినిమాతో ఒక్కసారిగా బ్లాక్ బస్టర్ హిట్ ఖాతాలో వేసుకుంది. న్యాచురల్ స్టార్ నాని నటించిన దసరా చిత్రంలో పక్కా పల్లెటూరి అమ్మాయి పాత్రలో కీర్తి యాక్టింగ్ అద్భుతమనే చెప్పాలి. అయితే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఎనిమిదేళ్లు కావస్తున్నా ఇప్పటివరకు కీర్తికి గ్లామర్ రోల్స్ మాత్రం రాలేదు. అంతేకాదు.. ఇప్పటివరకు ఒక్క సినిమాలో కూడా లిప్ లాక్ సీన్ చేయలేదు. గతంలో నితిన్ హీరోగా నటించిన ఓ ప్రాజెక్టులో లిప్ లాక్ సీన్ ఉండడంతో వెంటనే ఆఫర్ వదిలేసిందట. ఇక ఆ తర్వాత రెండేళ్లకు వీరిద్దరి ఖాతాలో రంగ్ దే సినిమా వచ్చింది. ఇదిలా ఉంటే ప్రస్తుతం కీర్తి బాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది. బీటౌన్ హీరో వరుణ్ ధావన్ తో కలిసి లిప్ లాక్ సీన్ చేయనుందనే టాక్ వినిపిస్తుంది. కానీ ఇందులో ఎంతవరకు నిజముందనేది మాత్రం తెలియరాలేదు.




# నాని సరిపోదా శనివారం నుంచి సాంగ్ విడుదల

న్యాచురల్ స్టార్ నాని కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం'. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని 31గా తెరకెక్కుతున్న సరిపోదా శనివారం నుంచి ఇప్పటికే మేకర్స్ మ్యూజికల్ హీట్ వేవ్ షురూ చేశారని తెలిసిందే. సూర్య మ్యాడ్‌నెస్ కౌంట్ డౌన్ షురూ.. అంటూ ఫస్ట్ సింగిల్ గరం గరం సాంగ్‌ను విడుదల చేయగా నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం ఇతర భాషల్లో టైటిల్‌తో విడుదలవుతుంది. ఈ మేరకు గరం గరం సాంగ్‌ను తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేశారు. అంటే సుందరానికి తర్వాత నాని-వివేక్ ఆత్రేయ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంక ఆరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ యాక్టర్ ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తోంది. గ్యాంగ్‌లీడర్ తర్వాత నాని, ప్రియాంకా మోహన్ కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది.


# ఆ యంగ్ హీరోతో స్పెషల్ సాంగ్‌లో స్టెప్పులేయనున్న ఇస్మార్ట్ బ్యూటీ..

తెలంగాణ యాసలో మాట్లాడుతూ.. ప్రేక్షకులను ఆకట్టుకుంది నభా నటేష్. ఈ సినిమా తర్వాత మళ్లీ మామూలే.. హిట్ అందుకోవడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. మాస్ రాజా రవితేజతో కూడా నటించింది ఈ చిన్నది. ఇక చివరిగా బెల్లం కొండ సాయి శ్రీనివాస్ తో అల్లుడు అదుర్స్ అనే సినిమాలో నటించింది. ఆ సినిమా కూడా డిజాస్టర్ అయ్యింది. ఆతర్వాత నభా నటేష్ రోడ్డు ప్రమాదానికి గురయ్యింది. సినిమాలకు గ్యాప్ ఇచ్చిన సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంది ఈ అమ్మడు. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు పూర్తిగా కోలుకున్న ఈ చిన్నది వరుస సినిమాలను లైనప్ చేస్తుంది. రీసెంట్ గా నిఖిల్ హీరోగా చేస్తున్న స్వయంభు సినిమాలో చేస్తుంది. అలాగే డార్లింగ్ అనే సినిమాలోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది ఓ ఐటెం సాంగ్ కు రెడీ అయ్యిందని తెలుస్తోంది. ఓ యంగ్ హీరో సినిమాలో స్పెషల్ సాంగ్ లో నభా నటేష్ నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. నాగ చైతన్య హీరోగా నటిస్తున్న తండేల్ సినిమాలో ఈబ్యూటీ స్పెషల్ సాంగ్ చేస్తుందట.



# డబుల్ ఇస్మార్ట నుంచి సాంగ్ విడుదల

రామ్ పోతినేని ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కుతోన్న 'డబుల్ ఇస్మార్ట్'లో నటిస్తున్నారు. ఇది 2019లో విడుదలై బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌ను అందుకున్న 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్. ఈ సినిమాలో హీరోయిన్‌గా కావ్య థాపర్ నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్, అలీ, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మి కౌర్ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమా ఆగస్టు 15న విడుదలవుతోంది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా టీజర్ అందరికీ మంచి కిక్ ఇచ్చి.. సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. సోమవారం ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను 'మాస్ సాంగ్ ఆఫ్ ది ఇయర్' అంటూ మేకర్స్ విడుదల చేశారు. 'స్టెప్పామార్' అంటూ సాగే ఈ పాట హై ఎనర్జిటిక్ మాస్ మూమెంట్స్‌తో సాగింది. ఈ పాటకు భాస్కరభట్ల సాహిత్యం అందించగా, అనురాగ్ కులకర్ణి, సాహితీ ఆలపించారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందించిన ఈ సాంగ్‌కు మణిశర్మ సంగీతం అందించారు.






# దళపతితో మరోమారు సందడి చేయనున్న సమంత!

తమిళ సినీరంగంలో దళపతి విజయ్-సమంత జోడీని హిట్ పెయిర్‌గా అభివర్ణిస్తారు. వీరిద్దరూ కలిసి నటించిన మూడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సాధించాయి. దీంతో ఈ జంట వెండితెరపై మరోమారు సందడి చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో విజయ్ 69వ చిత్రంలో సమంత కథానాయికగా ఖరారైందని తమిళ ఫిల్మ్ సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతున్నది. దళపతి విజయ్ రాజకీయ అరంగేట్రానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. తన చివరి చిత్రంగా 'విజయ్ 69'కు సన్నాహాలు చేస్తున్నారు. పొలిటికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రానికి హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తారు. వీ దానయ్య నిర్మాత. ఇందులో విజయ్ యువ రాజకీయ నాయకుడిగా కనిపిస్తారని అంటున్నారు. ఈ చిత్రంలో కథానాయికగా సమంత దాదాపుగా ఖరారైందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడుతుందని సమాచారం. ప్రస్తుతం సమంత స్వీయ నిర్మాణ సంస్థలో 'మా ఇంటి బంగారం' అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com